ప్రజాశక్తి

ఆదివారం 22 జూన్ 2025 — 8 పేజీలు

ఎన్‌టిఆర్ — కృష్ణా





విద్యుత్ భారాలు, స్మార్ట్‌మీటర్లు రద్దు కోరుతూ

4న సిపిఎం విద్యుత్ పోరుబాట

- నేటి నుండి విస్తృత ప్రచారం
- లక్ష సంతకాల సేకరణ
- పోస్టర్ ఆవిష్కరణలో కాశీనాథ్



ప్రజాశక్తి - విజయవాడ : పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, విద్యుత్ వినియోగదారులకు ఉరితాళ్లుగా తయారయిన స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని కోరుతూ జూలై 4న 'పోరుబాట' జరుగుతుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ తెలిపారు. దీనిలో భాగంగా విజయవాడ నగరంలోని ఎపిసిపిడిసిఎల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. రాజకీయాలకతీతంగా ప్రజలు పెద్దఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నగరంలోని శ్రీశ్రీ భవన్లో శనివారం 'విద్యుత్ పోరుబాట' పోస్టర్‌ను సిపిఎం నాయకులు ఆవిష్కరించారు. అనంతరం కాశీనాథ్ మీడియాతో మాట్లాడుతూ విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు, సర్‌ఛార్జీలు, వడ్డీలు తదితర రూపాల్లో విద్యుత్ భారాలను ప్రభుత్వం వినియోగదారులపై మోపుతోందన్నారు. స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని, విద్యుత్ ఛార్జీల భారాలను ఉపసంహరించుకోవాలని సిపిఎం చేపట్టిన 'పోరుబాట'లో భాగంగా ఈనెల 22 నుండి విస్తృత ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. సిపిఎం శ్రేణులు ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేస్తూ, సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపడతారని అన్నారు. నగర ప్రజల వద్ద నుంచి లక్ష సంతకాలను సేకరించి, సంబంధిత సంతకాల జాబితాతో కూడిన వినతిపత్రాన్ని 4న జరిగే నిరసన (మిగతా 2లో)

శాతవాహన వివాదంపై నిజనిర్ధారణ కమిటీ వేయాలి

రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్

విజయవాడ : సుదీర్ఘ కాలంగా వివాదంలో చిక్కుకుని, కబ్జాకు గురయ్యి కూల్చివేయబడిన శాతవాహన కళాశాల సమస్యపై నిజ నిర్ధారణ కమిటీ వేయాలని పలువురు డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాలు, పూర్వ విద్యార్థులు, నగర ప్రముఖులు, న్యాయవాదులతో ఒక నిజనిర్ధారణ కమిటి, అఖిలపక్షం వేయాలని, ఈ విద్యాసంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా అదే ప్రాంగణంలో కళాశాలను పునఃప్రారంభం చేయాలని కూల్చివేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని శనివారం బెజవాడ బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానించారు. బార్ అసోసియేషన్ వారి ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమానికి అధ్యక్షులు అబ్దుల్ కుద్దుస్ బాషా అధ్యక్షత వహించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, న్యాయవాదులు హాజరయ్యారు. కళాశాల పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఉయ్యూరు సాంబిరెడ్డి మాట్లాడుతూ (మిగతా 2లో)



యోగా సాధనతో ఆరోగ్యం

- కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ



స్టేడియంలో యోగాసనాలు వేస్తున్న దృశ్యం, కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ, సిపి రాజశేఖరబాబు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : భారత దేశ వారసత్వ సంపదైన యోగా భవిష్యత్తులో ఓ గేమ్ ఛేంజర్‌గా మారనుందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. ఆరోగ్య సంపదకు నిత్య యోగాసనాలు ఆచరించాలన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో స్థానిక ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో శనివారం యోగాసనాల కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. సిసిఎల్ఎ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. జయలక్ష్మీ, జిల్లా (మిగతా 2లో)

మిర్చి విత్తనాలు అధిక ధరలకు అమ్మితే చర్యలు

- ఎడిఎ భవానీ హెచ్చరిక
- పలు దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి - వత్సవాయి : దుకాణాల్లో మిరప విత్తనాలు అధిక ధరలకు అమ్మితే చర్యలు తీసుకుంటామని జగ్గయ్యపేట ఏడిఏ భవానీ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రమైన వత్సవాయిలో ఆమె విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. విత్తనాలు విక్రయాలకు సంబంధించిన లైసెన్సు, రసీదులు, పుస్తకాలు, స్టాకు వివరాలు, రిజిస్టర్ (మిగతా 2లో)



తనిఖీలు చేస్తున్న ఏడిఏ భవానీ

భూ సమీకరణపై మలివిడత గ్రామసభలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని అమరావతి విస్తరణలో భాగంగా మలివిడత భూ సమీకరణకు ప్రభుత్వం కసరత్తు వేగవంతం చేసింది. రెండో విడత భూ సమీకరణకు 44 వేల ఎకరాలకు సమీకరించాలని ఇప్పటికే నిర్ణయించుకున్న విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి ఇప్పటికే తొలి విడత అమరావతి మండలంలో గ్రామసభలను పూర్తి చేశారు. మలివిడత తాడికొండ మండలంలో గ్రామసభల నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నారు. తాడికొండ మండలం మోతడక, లచ్చన్నగుడిపూడి, తుళ్లూరు మండలం నెక్కలులో గ్రామస్తులతో ఆదివారం అభిప్రాయ సేకరణ చేయనున్నారు. రాజధాని నిర్మాణంలో భాగంగా ఇప్పటికే ప్రభుత్వం రైతుల నుంచి సేకరించిన 34 వేల ఎకరాలకు అదనంగా మరో 44 వేల ఎకరాలను కూడా రెండో విడతలో సమీకరణ ద్వారా తీసుకోవాలని నిర్ణయించారు. అయితే రాజధాని ఏర్పడినప్పుడు తుళ్లూరు, మంగళగిరి, తాడేపల్లి మండలాల్లో ఎంపిక చేసిన 29 గ్రామాల్లో చాలా వరకు భూముల ధరలు తక్కువగా ఉన్నాయి. మెట్టప్రాంతంలో ఎకరం రూ.20 లక్షలు, జరీబు గ్రామాల్లో ఎకరం రూ.50 లక్షల నుంచి రూ.కోటి వరకు ఉన్నాయి. రాజధాని అమరావతి వచ్చిన తరువాత చుట్టుపక్కల మండలాల్లో ధరలు భారీగా పెరిగాయి. ప్రధానంగా అమరావతి, తాడికొండ, క్రోసూరు, అచ్చంపేట, సత్తెనపల్లి, పెదకాకాని, మంగళగిరి,తాడేపల్లి, దుగ్గిరాల, తెనాలి, చేబ్రోలు తదితర మండలాల్లో భూముల ధరలు భారీగా పెరిగాయి. ఎకరం రూ. కోటి నుంచి రూ.3 కోట్ల వరకు పెరిగాయి. ఈనేపథ్యంలో రెండో విడత భూ సమీకరణలో తాము భూములు ఇస్తే మొదటి విడత రైతులకు ఇచ్చిన ప్యాకేజినే ఇస్తే తమకు నష్టమని రైతులు చెబుతున్నారు. ప్రధానంగా తాడికొండ, అమరావతి, పెదకాకాని తదితర

అధికారికంగా విడుదల కాని నోటిఫికేషన్

మండలాల వారు సమీకరణలో భూములు తీసుకుంటే తమకు ప్యాకేజీ పెంచాలనే డిమాండ్‌ను తెరపైకి తెస్తున్నారు. కానీ ప్రభుత్వం నుంచి ఇంత వరకు ఎటువంటి స్పష్టమైన ప్రకటన రాలేదు. సమీకరణపై కూడా అధికారికంగా నోటిఫికేషన్ రాలేదు. మంత్రి నారాయణ మాత్రం 44 వేల ఎకరాల సమీకరణ ఉంటుందని, ఇందులో 24 వేల ఎకరాలకు సంబంధించిన రైతులు తమ సానుకూలత వ్యక్తం చేశారని ప్రకటించారు. ఈనేపథ్యంలో రెండో విడత గ్రామసభలపై ఇంకా కొంత సందిగ్ధత కొనసాగుతోంది. రాజధాని అమరావతిలో 2015లో చేసిన భూ సమీకరణ పరిధి 217 చదరపు కిలో మీటర్ల వరకే ఉన్నాయి. భూ సమీకరణ పరిధిని పెంచేందుకు అసెంబ్లీలో సిఆర్‌డిఏ నిబంధనలను సవరించే తీర్మానాన్ని ఆమోదించాల్సి ఉందని, ఆ తరువాత అధికారిక ప్రకటన ఉంటుందని అధికార వర్గాల ద్వారా తెలిసింది. మలివిడత భూ సమీకరణలపై గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని దాదాపు నాలుగు మండలాల్లో గల 20 గ్రామాల్లో భూ సమీకరణకు సన్నాహాలు ఇప్పటికే జరుగుతున్నాయి. రాజధానికి సమీపంలో ఉన్న మండలాల్లో రోడ్డు పక్కన భూములకు అధిక ధరలు ఉండటం, లోపల భూములకు తక్కువ ధరలు ఉండటం వల్ల ఇద్దరికీ ఒకే ప్యాకేజి ఎలా అని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. తమకు కూడా 29 గ్రామాల పరిధిలోనే రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వాలని, కౌలు తక్షణం రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్లను రైతులు తెరపైకి తెచ్చారు. ప్రధానంగా అమరావతి రైల్వే లైను, 2500 ఎకరాల్లో స్పోర్ట్సు సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం, పారిశ్రామిక వేత్తలకు పెట్టుబడి పెట్టేందుకు తక్కువ ధరకు భూములు ఇచ్చేందుకు వీలుగా రెండో విడత సమీకరణకు సన్నద్ధం అవుతున్నట్టు తెలిసింది.

నగరంలో పలుచోట్ల యోగా డే

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : వన్‌టౌన్ కొత్తపేట ఎస్ఆర్ఎస్‌వి బిఇడి కళాశాలలో శ్రీవిద్య యోగాలయ అధినేత కోలా శ్రీలక్ష్మి సందేశం ఇచ్చారు. కళాశాల కార్యదర్శి మాజేటి సతీష్, ప్రెసిడెంట్ మోహనరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్య కనకదుర్గ మాట్లాడారు. కళాశాల అధ్యాపకులు పి.స్వరూప, సత్యవతి, సైమ పర్యవేక్షించారు. సహజయోగ ట్రస్ట్ ఆధ్వర్యంలో భవానీపురంలోని స్వాతికిడ్స్, కృష్ణలంకలోని నవభారత్ స్కూలు, విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు, మొగల్రాజపురం, గురునానక్ కాలనీలోని బజాజ్‌ఫైనాన్స్ సంస్థ కార్యాలయం, దర్శిపేటలోని కళ్యాణ సహజయోగ ధ్యానపద్ధతులపై అవగాహనా కార్యక్రమాలు జరిగాయి. రామవరప్పాడులో హెచ్‌ఎం ఎస్ఎవి తాయారు సందేశం ఇచ్చారు. ఓపెన్‌హార్ట్ సోషల్ ఆర్గనైజేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గుణదల, చిట్టినగర్, కెఎల్‌రావు నగర్, కృష్ణలంక, మధురానగర్ ప్రాంతాల్లో యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించారు. ట్రస్ట్ ఫౌండర్ రాసంశెట్టి నందకిషోర్, ప్రెసిడెంట్ రాసంశెట్టి తనుజారాణీ పాల్గొన్నారు.



చిన్నారుల మృతి కేసులో తండ్రి అరెస్టు?

విశాఖలో అదుపులోకి తీసుకున్న పోలీసులు !

ప్రజాశక్తి - మైలవరం : కన్న తండ్రే కాలయముడై కన్న బిడ్డలను కడ తేర్చాడు. చిన్నారులను చంపి తాను కూడా చనిపోతున్నానని లేఖ రాసి అందర్నీ నమ్మించాలని చూశాడు. చివరకు పోలీసులకు చిక్కాడు. విశాఖపట్నంలో తల దాచుకుంటున్న అతడిని శుక్రవారం ఉదయం పోలీసులు అరెస్టు చేసినట్లు సమాచారం. మైలవరంలో ఇటీవల ఇద్దరు చిన్నారులు అనుమానాస్పదంగా మతి చెందిన విషయం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సష్టించింది. ఈ ఘటన ఈనెల 12న ఆలస్యంగా వెలుగు చూసింది. మైలవరం మారుతి నగర్‌లో లక్ష్మీ హిరణ్య (9), లీలా సాయి (7) అనుమానాస్పదంగా మతి చెందారు. పోలీసులు అనుమానాస్పద కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. తండ్రి రవిశంకర్‌పై అనుమానం కలగటంతో ఆ దిశగా దర్యాప్తు ప్రారంభించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి విశాఖపట్నంలో పట్టుకున్నారు. విశాఖపట్నం నుంచి మైలవరం తీసుకొచ్చి మరింత సమాచారం కోసం విచారణ చేస్తున్నట్లు తెలిసింది. తండ్రి రవిశంకర్ చిన్నారులను దిండుతో అదిమి చంపాడని, తన పుట్టినరోజు కావడంతో అదే చివరి రోజు అని తలచి బిర్యానీలో విషం కలిపి పిల్లలకు తినిపించి హతమార్చాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకటి రెండు రోజుల్లో పూర్తి వివరాలు వెల్లడించనున్నట్లు పోలీసులు చెబుతున్నారు.

రోడ్డు అడ్డంగా నేలకొరిగిన వృక్షం

ప్రజాశక్తి - మొవ్వ : కృష్ణాజిల్లా మొవ్వ మండలం అయ్యంకి గ్రామ శివారులో గాలి వానకు వక్షం రోడ్డుపై నా వాలింది దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది అందులో కొన్ని రోజుల క్రితం మట్టి తోలటంతో వర్షానికి బురదకయ్యిగా మారి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ఇది ఎలా ఉంటే కరెంటు కూడా లేకపోవటం గ్రామం చీకట్లో ఉంది సంబంధిత అధికారులు నేలకొరిగిన చెట్టును తొలగించి విద్యుత్తు ను పునరుద్ధించి రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.



శ్రీ నాగ సత్తెమ్మ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట

పట్టణ సమీపంలోని స్టీల్ ప్లాంట్ జేఎల్ఎం క్వార్టర్స్ ప్రాంగణంలో గల శ్రీ నాగ సత్యమ్మ అమ్మవారి 14వ వార్షికోత్సవ వేడుకలు శనివారం నిర్వహించారు. శ్రీ నాగ సత్తెమ్మ అమ్మవారికి ఉదయం పంచామత అభిషేకం ప్రత్యేక పూజలు అలంకారాలను ఆలయ అర్చకులు టి ఎల్ ఎన్ ఆచార్యులు, సంపత్ జానకిరామ్ లు నిర్వహించారు. జేఎల్ ఎం ఇంచార్జ్ కిరణ్ కుమార్ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్టీల్ ప్లాంట్ పూర్వ ఉద్యోగ అధికారి సిఎన్ఎస్ శాస్త్రి లక్ష్మి దంపతుల ద్రవ్య సహాయంతో చింత శివయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. జేఎల్ఎం పూర్వ ఉద్యోగులు వి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సంగీత బృందానికి ఎంఎల్ఎ సత్కారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట

పట్టణంలోని పెద్ద రామాలయంలో తెలంగాణ రాష్ట్రం మునగాల గ్రామానికి చెందిన శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవస్థానం భక్త బందం వారిచే నల్లపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భక్తి సంకీర్తనల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్త సంగీత బందాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అభినందించి శాలువాతో సత్కరించారు.

మొదటిపేజీ తరువాయి



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు కాశీనాథ్

శాతవాహన వివాదంపై నిజ నిర్ధారణ కమిటీ వేయాలి

కార్పొరేట్ విద్య అమలు అవుతున్న రోజుల్లో పేద, మధ్య తరగతి కుటుంబాలకు తక్కువ ఫీజులతో అందుబాటులో ఉండే కళాశాలను కమిటీల్లో అంతర్గత విబేధాలు కారణంగా రాత్రికి రాత్రి కూల్చి వేశారని, దీని మీద పూర్వ విద్యార్థులు ఒక కమిటి గా ఏర్పడి ముందుకు వెళ్తున్నారని వివరించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు మాట్లాడుతూ ఎన్నడూ లేనిది మన విజయవాడ నగరంలో కూడా బుల్డోజర్ సంస్కృతి వచ్చిందన్నారు. కాలేజీలు కూల్చి వేయడం బాధాకరం అన్నారు. పేద వర్గాలకు విద్యను అందించే లక్ష్యంతో 1970లో నగరంలో ఏర్పడిన తొలి కళాశాల శాతవాహన అని గుర్తు చేశారు. ఈ కళాశాలను రక్షించేందుకు రాజకీయాలకు అతీతంగా ముందుకు సాగాలని అన్నారు. టిడిపి నాయకులు నవనీతం సాంబశివరావు మాట్లాడుతూ కళాశాలలో పని చేసిన పాత సిబ్బంది, ప్రస్తుత విద్యార్థులు కూడా ముందుకు రావాలని అన్నారు. దుర్గా మల్లేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీలో ఉన్న అవకతవకలు బహిర్గతం చేయాలని కోరారు. సీనియర్ న్యాయవాది సోము కష్ణమూర్తి, సంపర దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో చట్టాలలో అనేక లొసుగులు ఉన్నాయని, వాటి వల్ల తీర్పులు రావడంలో, న్యాయం జరగడంలో ఆలస్యం అవుతుందని అన్నారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట ప్రధాన కార్యదర్శి వలరాజు, వైఎస్సార్ విద్యార్థి సంఘం అధ్యక్షులు ఎ.రవిచంద్ర, పిడిఎస్‌యూ కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ ఈ సమస్యపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్య మంత్రి, విద్యాశాఖ మంత్రి లోకేష్ జోక్యం చేసుకుని కళాశాలను పునఃప్రారంభం చేయాలని, కళాశాల వద్ద ఉంచిన కాపాల దారుల్ని తొలగించి లోపలకు అనుమతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కార్యదర్శి డి విష్ణువర్ధన్, కార్యదర్శి మోతుకూరి అరుణ కుమార్, వల్లూరు నాగబాబు,రవికిరణ్, సైనుద్ధీన్, హైకోర్టు న్యాయవాది బైపూడి నాగేశ్వరావు, ఆర్ గంగాభవాని, ఏఐఎస్ఎఫ్ నాయకులు సాయి కుమార్, బిజెపి నాయకులు ఉప్పలపాటి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

4న సిపిఎం విద్యుత్ పోరుబాట

కార్యక్రమంలో అధికారులకు అందజేస్తామని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన స్మార్ట్ మీటర్లను పగులగొట్టాలని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు, మంత్రి నారాలోకేష్ పిలుపు ఇచ్చారని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత వారే వీటిని ఏర్పాటు చేస్తున్నారని విమర్శించారు. ఇది ప్రజలను వంచించడమే అవుతుందన్నారు. విద్యుత్ ఉద్యోగుల ముసుగులో అదానీ గ్రూపుకు చెందిన ప్రయివేటు ఉద్యోగులు దొంగచాటుగా వచ్చి ప్రజలకు మాయమాటలు చెబుతూ ఇళ్లకు కూడా స్మార్ట్ మీటర్లు బిగించే పనికి పూనుకుంటున్నారని చెప్పారు. ఇటువంటి మోసపూరిత చర్యలను సిపిఎం అడుగడుగునా అడ్డుకుంటుందన్నారు. ఇప్పటికే సింగ్‌నగర్, మధురానగర్ తదితర ప్రాంతాల్లో తమ పార్టీ శ్రేణులు స్మార్ట్ మీటర్లను అడ్డుకుని వాటి వల్ల కలిగే నష్టాలను వివరించినట్లు చెప్పారు. ఇటీవల సింగ్‌నగర్‌లో ఓ ఇంటికి బిగించిన స్మార్ట్ మీటరును తొలగించే వరకూ స్థానికులతో కలిసి ఆందోళన చేపట్టామన్నారు. దీంతో దానిని తొలగించారని చెప్పారు. పరిశ్రమలు, వ్యాపార సముదాయాలకు ఇప్పటికే స్మార్ట్‌మీటర్లు బిగించారని చెప్పారు. విద్యుత్ ఛార్జీల రూపంలో రూ.14,625 కోట్ల మేర భారం మోపిన టిడిపి కూటమి ప్రభుత్వం... అవి చాలవన్నట్లుగా వేల కోట్ల స్మార్ట్‌మీటర్ల భారాలను సిద్ధం చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. నగరంలోని ఓ షాపుకు సాధారణంగా రూ.17 వేలు వస్తున్న విద్యుత్ బిల్లు.... స్మార్ట్ మీటర్ ఏర్పాటుతో రూ.1.12 లక్షల బిల్లు వచ్చిందని చెప్పారు. దీంతో ఆ షాపు యజమానికి గుండె ఆగినంత పని అయిందన్నారు. స్మార్ట్ మీటర్ బిగిస్తే పీక్ అవర్స్‌లో ఒక రేటు, ఆ తర్వాత మరోరేటు ఇలా రోజులో విద్యుత్ రేట్లు మారుతుంటాయని, సెల్‌ఫోన్‌కు రీ ఛార్జీ చేయించుకున్నట్లే స్మార్ట్ మీటర్లకు ముందుస్తుగానే రీఛార్జి చేయించుకోవాల్సి ఉంటుందన్నారు. ఇటువంటి ప్రమాదకరమైన, భారమైన స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా సిపిఎం చేపట్టిన ఉద్యమంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఎన్నికల ముందు స్మార్ట్ మీటర్లను పగులగొట్టాలని చెప్పిన చంద్రబాబు, లోకేష్...ఇప్పుడు వారే వీటిని ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. దీనిపై సిఎం, డిప్యూటీ సిఎం, మంత్రి లోకేష్ రాష్ట్ర ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం విజయవాడ పశ్చిమ, తూర్పు సిటీ కమిటీల కార్యదర్శులు బోయి సత్యబాబు, పి.కృష్ణ పాల్గొన్నారు.

యోగా సాధనతో ఆరోగ్యం

కలెక్టర్ జి. లక్ష్మీశ, నగర పోలీస్ కమీషనర్ ఎస్ వి రాజశేఖర్ బాబు, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, డిసిపి కె.జి.వి సరిత, మాజీ మంత్రి పీతల సుజాత, ఏపిఎన్‌జివో రాష్ట్ర అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ తదితరులు వేలాంధిమందితో కలిసి యోగాసనాలను ఆచారించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నెల రోజులపాటు నగరంలోని యోగా స్ట్రీట్‌లో వివిధ శాఖల అధికారులు, సిబ్బది, స్వచ్చంద సంస్థలు, యోగా ఆసోసియేషన్, యోగా వాకర్స్, తదితర అసోసియేషన్లు, మాజీ సైనికులు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలతో యోగాసనాలను ఆచరించినట్లు చెప్పారు. జిల్లాలోని 605 గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో 5,454 ప్రాంతాలలో 8 లక్షల 50 వేల మందికి శిక్షణ ఇచ్చి కామన్ యోగా ప్రోటోకాల్ ప్రకారంగా యోగాసనాలు ఆచరించారన్నారు. నగర పోలీస్ కమిషనర్ ఎస్‌వి రాజశేఖర్ బాబు మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా గిన్నీస్ వరల్డ్ రికార్డులో అందరినీ భాగస్వాములను చేస్తూ నెల రోజుల పాటు యోగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించుకున్నామన్నారు. మే 21వ నుండి ప్రతీ రోజు ఒక్కొక్క థీమ్‌లతో బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లోను పర్యాటక ప్రాంతాలలోను నిర్వహించుకున్నామన్నారు. కృష్ణానదిలో వాటర్ క్రాఫ్ట్ ఫ్లోటింగ్ యోగాతో ప్రపంచ రికార్డులో నమోదు కావడం మన జిల్లాకు గర్వకారణమన్నారు. అనంతరం నిర్వహించిన పలు సాంస్కతిక కార్యక్రమాలు అలరించాయి. ముఖ్యంగా అమరావతి యోగా అండ్ ఏరోబిక్స్ ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో సాగిన కళాత్మక ప్రదర్శన, దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల త్యాగాలను పోరాట పటిమను గుర్తుచేసింది. స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్టేడియం వద్ద జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, ఆర్‌డివో కె. చ్కెతన్యలు మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో ఫ్లోటింగ్ యోగాలో వరల్డ్ రికార్డు సాధించడంలో పాల్గొని ముఖ్య భూమిక నిర్వహించిన యోగాఅసోసియేష్న్ సభ్యులకు, నెల రోజుల పాటు యోగా మాసోత్సవాలలో పాల్గొన్న జిల్లా అధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సర్టిఫికెట్లు మెమెంటోలు అందజేశారు.

మిర్చి విత్తనాలు అధిక ధరలకు అమ్మితే చర్యలు

బుక్కులు, పే స్లిప్పులు, ఇన్ వాయిస్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా భవానీ మాట్లాడుతూ పత్తి విత్తనాలు ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఎమ్మార్పీ ధరకు మించి అమ్మ రాదని సూచించారు. రైతులందరూ విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు దుకాణాలు నుంచి తప్పనిసరిగా బిల్లు రసీదు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఆ పంట పూర్తయ్యేంతవరకు బిల్లులు జాగ్రత్తగా దాచుకోవాలని సూచించారు. మార్కెట్ యార్డ్‌లో ఇంటిగ్రేటెడ్ లో అగ్రి ల్యాబ్ లో ఉచితంగా హాలో, ఎరువులు పరీక్షలు చేస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏవోలు టెక్నికల్ అసిస్టెంట్లు రాకేష్, ఉమామహేశ్వర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యోగా దినోత్సవం

జూన్ 21 అంతర్జాతీయ 11వ యోగా డే సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల పాఠశాలల్లో, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. యోగా వల్ల కలిగే ప్రయోజనాలను పలువురు ప్రముఖులు వివరించారు. విద్యార్థులు, ఉద్యోగులు యోగాసనాలు వేసి యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.



యోగాసనాలు వేస్తున్న కలెక్టర్ డికె.బాలాజీ, జెసి గీతాంజలి శర్మ, ఎంపి బాలశౌరి, కొనకళ్ల, బోడె ప్రసాద్, ముడా చైర్మర్ తదితర ప్రముఖులు

ప్రజాశక్తి - ఉయ్యూరు : శ్రీ విశ్వశాంతి విద్యాసంస్థల ప్రాంగణంలో ఘనంగా జిల్లాస్థాయి అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, పెనమలూరు శాసన సభ్యులు బోడె ప్రసాద్, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ముడా చైర్మన్ మట్టా ప్రసాద్, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాపారావు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడారు. గన్నవరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవం నిర్వహించారు. ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొని మాట్లాడారు. వికెఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు, అధ్యాపకులు నవీన్ ఆర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ముస్తాబాద్‌లో నవభారత్ స్కూల్‌లో జరిగిన యోగా కార్యక్రమంలో కరెస్పాండెంట్ షేక్ ఇమామ్, సమీర, టీచర్లు పాల్గొన్నారు. **కోడూరు :** కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని స్వతంత్రపురం గ్రామంలో గల శ్రీ చామర్తి ప్రకాశరాయ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి విద్యార్థులకు యోగ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం హైస్కూల్ గ్రౌండ్‌లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివద్ధి అధికారి సుధా ప్రవీణ్, లయన్స్ క్లబ్ కోడూరు మండలం అధ్యక్షులు పూతబోయిన సీతారత్న సాయిబాబు పాల్గొన్నారు. **నందివాడ :** మండలంలోని 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జూన్ 21న శనివారం ఉదయం నందివాడ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. **గుడ్లవల్లేరు :** గుడ్లవలేరులోని, ఏ ఏ ఎన్ ఎం అండ్ వి వి ఎస్ ఆర్ పాలిటెక్నిక్, హై స్కూల్, ఫార్మసి కళాశాలలో యోగ మిత్ర కేడి ఎన్.వి.శ్రీనివాస్ యోగ ప్రాముఖ్యతను వివరించారు. అంగలూరు వైట్ కళాశాలలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బాసం చంద్రశేఖర ఆధ్వర్యంలో యోగ ప్రాముఖ్యతను వివరించారు. **తోట్లవల్లూరు :** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలవద్ద, పాఠశాలలవద్ద ఎంపిడిఒ కార్యాలయం వద్ద యోగాసనాలు వేసి విజయవంతంగా నిర్వహించారు. తహశీల్దార్ కె.కుసుమకుమారి, ఎంపిడిఒ కెఎస్.రవికాంత్ ఎంఇఒలో జి.వెంకటేశ్వర రావు, సురేష్ పాల్గొన్నారు. **ఉంగుటూరు :** పెద్ద ఆవుటపల్లి శ్రీ సాయి శ్రీనివాస హైస్కూల్లో యోగా దినోత్సవం నిర్వహించారు. శ్రీ సాయి శ్రీనివాస హైస్కూల్ ప్రిన్సిపాల్ కెజిఎస్ సాయిబాబు విద్యార్థులు, తల్లిదండ్రులు, అంగన్వాడీ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు. **గూడూరు :** యోగాంధ్ర 2025లో భాగంగా శనివారం గూడూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో యోగా డే ఘనంగా నిర్వహించారు. **మొవ్వ :** మండలంలోని 21 గ్రామాలలో 142 ప్రాంతాలలో ఈ వేడుకలు నిర్వహించారు. **మచిలీపట్నం రూరల్ :** మచిలీపట్నం మండలం కానూరు పంచాయతీలోని కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు (మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్) శ్రీ గోపు సత్యనారాయణ అధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని యోగా చేసి, ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు యోగా మీద అవగాహన కల్పించారు. స్థానిక పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయాలో యోగా దినోత్సవం నిర్వహించారు. పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీ మహమ్మద్ ఆసిఫ్ హుస్సేన్ పాల్గొన్నారు. సత్య భారతి స్కూల్‌లో యోగాసనాలు, స్వచ్ఛ ఆంధ్ర, అవగాహన ర్యాలీ చేశారు. చిన్నాపురం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో, చేశారు. **పమిడి ముక్కల :** పమిడి ముక్కల మండలం అభివద్ధి కార్యాలయంలో యోగాంధ్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముక్కల మండల అభివృద్ధి అధికారి సీతారామరాజు, మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. **మచిలీపట్నం రూరల్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కృష్ణా విశ్వవిద్యాలయంలో వందల మందితో యోగా నిర్వహించారు. శనివారం కృష్ణా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో యోగా గురువు శ్రీనివాస్ ఆధ్వర్యంలో 300 వందల మందితో యోగా చేశారు. ఉపకులపతి ఆచార్య కె.రాంజీ, రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.ఉష, పలువురు ఆచార్యులు, సహాయ ఆచార్యులు, బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, ఎన్‌సిసి విద్యార్థులు యోగా చేశారు. కంకిపాడులో మండల కార్యాలయాల అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు. **మొవ్వ :** ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మండవ జానకి రామయ్య సులోచన క్షేత్రయ్య కళ్యాణమండపంలో యోగ గురువు తాత శివ శిక్షణ ఇచ్చారు. **పెనమలూరు :** తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని కానూరు విఆర్ సిద్ధార్థ కాలేజ్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన యోగా శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తాడిగడప మున్సిపాలిటీ కమిషనర్ భవాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **బంటుమిల్లి :** కొమ్మారెడ్డి స్కూల్లో యోగా నిర్వహించారు. ఉపాధ్యాయుడు యస్.చంద్రశేఖర్ పర్యవేక్షణలో ఉదయం విద్యార్థిని, విద్యార్థులతో పాఠశాల ఆవరణలో యోగాసనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, యంగ్ డైరెక్టర్ క్రొమ్మారెడ్డి చైతన్య, ప్రధానోపాధ్యాయులు ఎన్. శ్రీనివాసరావు పాల్గొన్నారు. **కంకిపాడు :** నలంద విద్యానికేతన్, ఈడుపుగల్లు, వసంతా క్యాంపస్‌లో ఉపాధ్యాయుల పర్యవేక్షణలో వివిధ రకాల యోగాసనాలను నలంద విద్యార్థులతో కలిసి యోగ ఉపాధ్యాయురాలు బి.దుర్గ ప్రదర్శించారు. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బందులు పాల్గొన్నారు. ధనేకుల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో నేషనల్ సర్వీస్ స్కీమ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది, డిప్లొమా విద్యార్థులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. ప్రఖ్యాత యోగా గురువు స్వామి అంబర, ఈశా ఫౌండేషన్ స్వచ్ఛంద సేవకుల మార్గదర్శనంలో యోగ ప్రాక్టీసులు నిర్వహించారు. **గుడివాడ :** ఎన్‌టిఆర్ స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్టీఆర్ స్టేడియం, పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో సుమారు వెయ్యిమందికి పైగా యోగాపై అవగాహన, శిక్షణ అందించి, అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఆర్‌డివో బాలసుబ్రహ్మణ్యం, తహశీల్దార్ టిఎన్ఎస్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.



సర్కార్ విద్యా విధానంపై నిరసన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని కవుతరంలోని మండల పరిషత్ ఫౌండేషన్ స్కూల్ చెందిన మెయిన్ స్కూల్ ఎదుట శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల నిరసన వ్యక్తం చేశారు. వైసిపి మహిళా గుడ్లవల్లేరు మండల అధ్యక్షురాలు పడమటి సుజాత నాయకత్వంలో శనివారం ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ పాఠశాలలోని 3, 4, 5వ తరగతులను జిల్లా పరిషత్ స్కూల్‌కి తరలించినట్లు సుజాత పేర్కొన్నారు. జెడ్పీ స్కూల్ విద్యార్థులకు దూరం కావటంతో రానున్న రోజుల్లో ఇబ్బందులు ఎదుర్కోనున్నారని చెప్పారు. మెయిన్ స్కూల్లో గ్రౌండ్, విశాలమైన భవనం ఉండగా అలాంటి పాఠశాల నుండి ఆ తరగతి గదులను తరలించొద్దని కోరారు. ఇక్కడ గతంలో ఉండే తరగతులను ఆ స్కూల్లోనే ఉంచాలంటూ విద్యార్థుల తల్లిదండ్రుల వినతిని ప్రభుత్వ అధికారులు గమనించాలని సుజాత కోరారు.



వెంకట్రామ్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - కోడూరు : మండల పరిధిలోని లింగారెడ్డిపాలెం గ్రామపంచాయతీ శివారు జరుగువానిపాలెం గ్రామంలో అవనిగడ్డ నియోజకవర్గం శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ తనయుడు వెంకట్రామ్ (రాజబాబు) జన్మదిన వేడుకలను జనసేన పార్టీ నాయకులు జరుగు పోతురాజు, జరుగు ఆదినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టపాసులు కాల్చి, కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పి సి చైర్మన్ పెద్ద సంఖ్యలో జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంకెంత కాలం అబద్ధాలతో రాజకీయం : టిడిపి

ప్రజాశక్తి - కలక్టరేట్ (కష్ణా) : తప్పుడు పనులు చేసి తిరిగి ఎదుటి వారిపై నిందలేయాలని చూస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని టిడిపి నగర నాయకత్వం వైసీపీ నేతల్ని హెచ్చరించారు. శనివారం నియోజక వర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లోగిశెట్టి వెంకట స్వామి, బచ్చుల అనిల్ కుమార్ మాట్లాడుతూ నీతి నిజాయితీలతో వ్యాపారం చేస్తూ, ప్రజల కోసం పాటుపడే వ్యక్తులపై నిందలేయాలని చూస్తే సహించేది లేదని వైసీపీ నాయకులను హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పంచ పర్వాల కాశీ విశ్వనాథ్, బొడ్డు శ్రీను పాల్గొన్నారు.

23 నుంచి సర్పంచ్‌లకు శిక్షణ

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ : డి.పి.ఆర్.సి.ప్రిన్సిపల్ కృష్ణా, జిల్లా ప్రజా పరిషత్ కార్యనిర్వహణాధికారి ఆదేశాల మేరకు కృష్ణా జిల్లాలో ఎన్నికైన మహిళా గ్రామ పంచాయతీ సర్పంచ్ లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాల్లో భాగంగా మచిలీపట్నం మండల ప్రజా పరిషత్ పరిధిలోని మహిళా సర్పంచ్‌లకు ఈ నెల 23.నుండి25 వరకు 3 రోజులు పాటు మచిలీపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ సిహెచ్.వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అందరు మహిళా సర్పంచ్‌లు తప్పని సరిగా హాజరు కావలసినదిగా కోరారు. మచిలీపట్నం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడు ఈ శిక్షణా కార్యక్రమాన్ని తప్పని సరిగా హాజరు కావాలని కోరారు. మహిళా గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు 23వ తేదీ ఉదయం 9.30 గంటలకు మచిలీపట్నం మండల ప్రజా పరిషత్ సమావేశపు మందిరానికి హాజరై రిపోర్ట్ చేయవలసినదిగా కోరారు.

ఆదర్శ గ్రామాల ఎంపికకు కృషి : కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి - కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కార్యక్రమం కింద 54 గ్రామాలను గుర్తించారని వాటిలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని సౌకర్యాలు ఉండేలా పర్యవేక్షించి ఆ గ్రామాలు దేశంలోనే ఉత్తమ ఆదర్శ గ్రామాలుగా ఎంపికయ్యేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ అధికారులను ఆదేశించారు. శనివారం నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ హాల్లో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జున్ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కార్యక్రమంపై క్షేత్రాధికారులు, మండల ప్రత్యేక అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇదివరకు స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం పట్టణ ప్రాంతాల్లో నిర్వహించే వారని ప్రస్తుతం గ్రామాలకు కూడా విస్తరిస్తున్నారన్నారు. కేంద్ర బృందం జిల్లాలో గుర్తించిన 54 బహిరంగ మూత్ర విసర్జన లేని గ్రామాల్లో పర్యటించి సౌకర్యాలు పరిశీలించాక రేటింగ్ ఇస్తారన్నారు. మంచి ర్యాంకు సాధించాలంటే ముఖ్యంగా మూడు కేటగిరీలు ఉన్నాయని అందులో కేంద్ర బృందం కార్యాలయపు పోర్టల్‌లో డెస్క్‌టాప్ డేటా వివరాలు పరిశీలిస్తుందన్నారు. గ్రామాల్లో కేంద్ర బృందం నేరుగా పర్యటించి అక్కడి స్థితిగతులను గమనిస్తుందన్నారు. ముఖ్యమైన ప్రదేశాల్లో పారిశుధ్యం మరుగుదొడ్లు తదితర సౌకర్యాల పైన ఎంతవరకు సంతృప్తి చెందారు పౌరుల ప్రతిస్పందన సేకరిస్తారన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయాలు గానీ, అంగన్వాడీ కేంద్రాలు గానీ, ప్రభుత్వ ఆసుపత్రులుగాని, ప్రార్థన మందిరాలు తదితర ప్రజలు ఎక్కువగా వచ్చే ప్రదేశాల వద్ద వారికి క్రియాత్మకమైన మరుగుదొడ్లు ఇతర సౌకర్యాలు సరిగా ఉన్నాయా లేదా ఒకసారి చెక్ లిస్ట్ ప్రకారం పరిశీలించుకోవాలన్నారు. ఏమైనా లోటుపాట్లు ఉంటే వెంటనే సరి చేయాలన్నారు. కేంద్ర బృందం వారం రోజుల్లో జిల్లాకు వచ్చే అవకాశం ఉందని ఆలోగా అన్ని రికార్డులు సరిగా నిర్వహించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర అధికారులతో సమన్వయం చేసుకొని ఉత్తమ గ్రామాలుగా ఎంపిక అయ్యేలా చొరవ చూపాలన్నారు. ప్రతి కుటుంబానికి వ్యక్తిగత మరుగుదొడ్లు ఉండాలన్నారు. ఎస్ హెచ్ జి మహిళలకు వారు నిర్వహించే సమావేశాల్లో ఒక అజెండా అంశంగా దీన్ని ఉంచాలన్నారు. ముఖ్యమైన కూడళ్లలో స్వచ్ఛ ఆంధ్రపై ప్రచార బోర్డులను ఏర్పాటు చేయాలని, మరుగుదొడ్ల గోడలపై స్వచ్ఛ ఆంధ్ర రంగులను వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కే. కన్నమ నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నటరాజు,మండల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు, సిడిపివోలు, డి ఎల్ పి ఓ లు, డి ఎల్ డి వో లు తదితర అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ



గృహ కార్మికుల హక్కులు కాపాడండి

ప్రజాశక్తి - విజయవాడ : గహ కార్మికుల హక్కులు కాపాడి వారికి ప్రత్యేక చట్టం రూపొందించాలని మౌంట్ ఫోర్ట్ సోషల్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ (విజయవాడ) బ్రదర్ వర్గీస్, సిస్టర్ జెనస్టస్, సిస్టర్ లోలిత తోప్పో అన్నారు. అంతర్జాతీయ గహ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... గహ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలని, సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని, గహ కార్మికులకు భద్రత చేకూర్చాలని, వీరికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్లతో కూడిన మెమొరాండంను అమరావతి సచివాలయంలో కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాశ్‌కు, కార్మికశాఖ అడిషనల్ సెక్రటరీ గంధం చంద్రుడుకు అందజేసినట్టు చెప్పారు. సమావేశంలో సిస్టర్ వ్యాకుల మేరీ, జోసఫ్, వాసు, ఫీల్డ్ కో ఆర్డినేటర్‌లు జ్యోత్స్న, లక్ష్మీప్రియ, ఉమామహేశ్వరి, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి ఎంజి రోడ్‌లోని కళానికేతన్ షోరూమ్, టిప్పీ టాప్పీ షోరూమ్, మర్కంటైల్ భవనాలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈకార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానం, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి సిబ్బంది పాల్గొన్నారు.

బస్సుల్లో నిద్ర, ఆకలి కేకలు... ఇదేనా యోగాంధ్ర ?

ఒపిడిఎస్, ఎస్ఎఫ్ఐ ఆగ్రహం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్, నందిగామ : 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం (యోగాంధ్ర 2025) సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు, లంబసింగి వంటి గిరిజన ప్రాంతాల నుంచి 25 వేల మంది విద్యార్థులను కనీస సౌకర్యాలు లేకుండా తరలించిన ప్రభుత్వం దారుణ నిర్లక్ష్యాన్ని పిడిఎస్‌ఒ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సురేష్, ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపినాయక్, తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన శనివారం వారు వేర్వేరు ప్రకటనలు విడుదల చేశారు. గిన్నిస్ రికార్డు కోసం 108 సూర్యనమస్కారాలు చేయించేందుకు ఈ విద్యార్థులను శుక్రవారం తెల్లవారుజామున ప్రత్యేక బస్సుల్లో ఏయూ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్‌కు తీసుకొచ్చారని, అయితే సరైన ఆహారం, తాగునీరు, మరుగుదొడ్లు, వసతి సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలిపారు. శుక్రవారం రాత్రి భోజనాలు సరిపోక, ఆకలితో అలమటించిన చిన్నారులు హాహాకారాలు చేశారని పేర్కొన్నారు. వసతి ఏర్పాట్లు లేక, వందల మంది మైదానాల్లో, బస్సుల్లో నిద్రించారని తెలిపారు. రోడ్డుపై భోజనాలు తీసుకోవాల్సిన దుస్థితి, క్యూలైన్లలో గంటల తరబడి నీరు, భోజనం కోసం వేచి ఉండాల్సిన అవస్థ ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ అమానవీయ చర్య ప్రభుత్వ బాధ్యతారాహిత్యం, గిరిజన విద్యార్థుల పట్ల నిర్లక్ష్య ధోరణిని స్పష్టం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకులు చేసే తప్పులను, అభివద్ధికి తోడ్పడకుండా వ్యవహరిస్తున్న శైలును కప్పిపుచ్చుకోవడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిందని విమర్శించారు.

మున్సిపల్ కార్మికుల బైక్ ర్యాలీ

● 25 నుంచి సమ్మెకు సన్నద్ధం ● సంక్షేమ పథకాలు ఇవ్వాలని, వేతనాలు పెంచాలని డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడ : మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన నగరంలో పెద్దఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇంజనీరింగ్ (వాటర్, పార్కు, వెహికల్ డిపో మెకానికులు, స్ట్రీట్ లైటింగ్, టౌన్ ప్లానింగ్, కంప్యూటర్ ఆపరేటర్స్) కార్మికుల జీతాలు పెంచాలని, మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులకు తల్లికి వందనం, ఇతర సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి పాత ప్రభుత్వ ఆసుపత్రి, తాలూకా ఆఫీసు మీదుగా, లెనిన్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ జరిగింది. ఈసందర్భంగా యూనియన్ నగర అధ్యక్షుడు జ్యోతి బస్, నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి టి. ప్రవీణ్ మాట్లాడుతూ మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్ల జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే ఆప్కాస్‌లో పనిచేస్తున్నటువంటి ప్రతి కార్మికుడికి "తల్లికి వందనం" పథకం వర్తింప చేయాలని కోరారు. అదేవిధంగా సంక్షేమ





పథకాలన్నీ కూడా మున్సిపల్ కార్మికులందరికీ వర్తింప చేయాలని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో చేసినటువంటి 17 రోజుల సమ్మెకు సంబంధించిన జీవోలు విడుదల చేయాలని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం, 12వ పిఆర్‌సి అమలకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే కార్మికులు సమ్మెలోకి వెళతారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ యూనియన్ నగర కోశాధికారి డి స్టీఫెన్ బాబు, వాటర్ సెక్షన్ బాధ్యులు దుర్గారావు, సైదులు, నారాయణ, పార్క్ సెక్షన్ బాధ్యులు టీ చిన్న, వెహికల్ డిపో మెకానికల్ బాధ్యులు దుర్గా ప్రసాద్, కోటేశ్వరరావు, పకీరు, కుమార్, ప్రసాద్, వెహికల్ డిపో ప్రధాన కార్యదర్శి జలసూత్రం నాగరాజు, గార్ల పాటి మహేష్, బత్తుల రవి, టీ తిరుపతమ్మ, శీలం దాసు, సాంబులు తదితరులు పాల్గొన్నారు.

అత్యుత్తమ ఫలితాల సాధనే శ్రీ గౌతమ్ లక్ష్యం

డైరెక్టర్, కరస్పాండెంట్ లయన్ ఎన్.సూర్యారావు



విజయవాడ : ఈ ఏడాది జరిగిన ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షల్లో తమ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారని, 98 శాతానికిపైగా ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి విజయకేతనం ఎగురవేశారని ప్రముఖ విద్యావేత్త, విద్యా సేవారత్న శ్రీ గౌతమ్ విద్యా సంస్థల డైరెక్టర్, కరస్పాండెంట్ లయన్ ఎన్.సూర్యారావు తెలిపారు. ఈ.శరణ్య 600 మార్కులకుగాను 591 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచిందన్నారు. ఎస్.కీర్తన 587, ఎన్.ఈశ్వరి 580 మార్కులు సాధించారని, 48 మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించి తమ సత్తా చాటుకున్నారని తెలిపారు. విజయవాడ వన్‌టౌన్‌లోని చిట్టినగర్‌లో గత 26 సంవత్సరాల క్రితం చిన్న విద్యా సంస్థగా ఆవిర్భావించిన తమ పాఠశాల అనేక శాఖలుగా విస్తరిస్తూ తల్లిదండ్రుల సహకారంతో దినదినాభివద్ధి చెందుతోందని సూర్యారావు తెలిపారు. వేల మంది విద్యార్థులకు వందల మంది ఉపాధ్యాయలకు భతిని కల్పిస్తూ, ఒక చక్కని విద్యా సంస్థగా ముందుకు సాగుతోందన్నారు. ప్రణాళికా బద్ధమైన విద్య, అత్యుత్తమ క్రమశిక్షణ, నిపుణులైన ఉపాధ్యాయలతో ఉత్తమ శిక్షణ అందిస్తూ ప్రతి యేటా ఎస్ఎస్‌సిలో అత్యున్నత ఫలితాలు సాధిస్తున్న విద్యా సంస్థ ఏదైనా ఉందంటే అది శ్రీ గౌతమ్ విద్యా సంస్థ అన్నారు. తమ పాఠశాలలో విద్యాభోధన గావించిన ఎంతోమంది విద్యార్థులు దేశ విదేశాల్లో అత్యున్నత స్థాయిలో ఉండటం తమ పాఠశాలకు ఎంతో గర్వకారణమన్నారు. తన స్కూల్ పలు ప్రత్యేకతలు కలిగి ఉందన్నారు. సిసిఇ మోడల్స్‌తో కమ్యూనికేషన్స్ స్కిల్స్, రీడింగ్, రైటింగ్, లెర్నింగ్, డెవలప్ మెంట్, ప్రైమరీ క్లాసులో ప్లే వే మేథాడ్స్, అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్, హ్యాండ్ రైటింగ్ పై ప్రత్యేక శ్రద్ధ, ప్రీ ఐఐటీ, బిట్ శాట్‌లో హై స్కూల్ విద్యార్థులకు విద్యాబోధన వంటి ప్రత్యేకతలు కలిగి ఉందన్నారు. సిసి కెమెరాల పర్యవేక్షణ లో చక్కని విద్యాబోధన. డిజిటల్ స్మార్ట్ క్లాస్ ప్రోగ్రాం, ఎల్‌కెజి నుండి 10వ తరగతి వరకు. పూర్తి స్థాయి క్వాలిఫైడ్ ఫ్యాకల్టీ, కరాటే, యోగా, డాన్సులతోపాటు చెస్, ఇండోర్ గేమ్స్‌పై ప్రత్యేక శ్రద్ధ, 3 నుండి 10వ తరగతి వరకు ఫ్రీ స్టడీ అవర్స్, ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలలో ప్రతి సంవత్సరం 100 శాతం ఉత్తీర్ణత, మధ్యతరగతి వర్గాలకు అందుబాటులో ఫీజులతో సజనాత్మకతను పెంపొందించే లక్ష్యంతో విద్యన అందిస్తున్నట్లు పాఠశాల డైరెక్టర్, కరస్పాండెంట్ లయన్ ఎన్.సూర్యారావు వివరించారు.





వెలంపల్లిని కలిసిన వైసిపి నేత బడేమియ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఇటీవల నూతనంగా నియమితులైన వైసిపి రాష్ట్ర మైనారిటీ సెల్ సహాయ కార్యదర్శి షేక్ బడేమియ శుక్రవారం స్థానిక బ్రాహ్మణ వీధిలోని వైసీపీ కార్యాలయంలో పశ్చిమ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావుని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్‌లు యరడ్ల ఆంజనేయ రెడ్డి, ఎమ్‌డి.ఇర్ఫాన్, మండేపూడి చటర్జీ, బాపతి కోటిరెడ్డి, నాయకులు కొనకళ్ల విద్యాధరరావు, కేసరి కష్ణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యోగా డేకి రూ. 300 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం : వైసిపి

ప్రజా శక్తి - విజయవాడ సిటీ : చేసేది ఒకటి చెప్పేది మరొకటి అన్న చందంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవహరిస్తున్నారని వైసీపీ రాష్ట్ర బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేసరి కష్ణారెడ్డి విమర్శించారు. శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేసింది, లక్షల కోట్ల రూపాయల అప్పులు భారాన్ని ప్రజలపై మోపిందంటూ తప్పుదారి పట్టిస్తున్న చంద్రబాబు... విశాఖపట్నం వేదికగా యోగ డే పేరిట ఒక్కరోజులో రూ.300 కోట్లు ఖర్చు చేయడం ఎంతవరకు సబబు అని నిలదీశారు. సంపద సష్టిస్తాననడం అంటే ప్రజాధనాన్ని దూబరాగా ఖర్చు చేయడమేనా అని ప్రశ్నించారు. కూటమి నేతలు చెప్పే మాటలకు చేసే చేతలకు సంబంధమే లేకుండా పోయింది అని కేసరి కష్ణారెడ్డి ధ్వజమెత్తారు.



సత్తెమ్మ తల్లి ఆలయం ఇఒ సస్పెన్షన్

ప్రజాశక్తి- నందిగామ : మండలంలోని అంబరుపేటలో గల శ్రీ సత్యమ్మ తల్లి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి హరిగోపినాధ్ సస్పెండ్ అయ్యారు. ఈ మేరకు దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా అత్తిలి మదన గోపాలస్వామి దేవస్థాన ఇఓగా ఉన్న సమయంలో జరిగిన నిధుల దుర్వినియోగంపై సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

షేక్ రాజా ఆస్పత్రి ముంపు నివారణకు చర్యలు

సిపిఎం కార్పొరేటర్ సత్యబాబు వినతికి స్పందించిన అధికారులు

ప్రజా శక్తి - విజయవాడ సిటీ : కొత్త పేట షేక్ రాజా సాహెబ్ జనరల్ ఆస్పత్రిలో చిన్నపాటి వర్షానికి ముంపు గురవుతుంది. హాస్పిటల్‌లో వర్షం నీరు నిలబడకుండా ఉండేలా చర్యలు చేపట్టాలని కోరుతూ మున్సిపల్ అధికారులకు కార్పొరేటర్ బోయి సత్యబాబు చేసిన ఫిర్యాదు మేరకు స్పందన లభించింది. శనివారం కార్పొరేషన్ సిబ్బంది హాస్పిటల్ డ్రైనేజీ సమస్య పరిష్కారం దిశగా మరమ్మత్తుల పనులు చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ బి.సత్య బాబు మాట్లాడుతూ షేక్ రాజా ఆసుపత్రి ఇరువైపులా రోడ్లు ఎత్తు పెరగడం వలన ఆసుపత్రి ప్రాంగణం చిన్నపాటి వర్షాలకి జలమయం అవుతుందన్నారు. వర్షం నీటి పారుదల సక్రమంగా లేక డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిని ఆసుపత్రి కి వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో డ్రైనేజీ సమస్యను మున్సిపల్ కమిషనర్ దష్టికి తీసుకెళ్లగా, ఆయన స్పందించి అధికారులు డ్రైనేజీ మరమ్మతుల పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. యూజీడి నిర్వహణ సక్రమంగా లేక యూజీడి నుండి మురుగునీరు వెనక్కి వస్తుందన్నారు. యుజిడి మెయిన్ లైన్లు శుభ్రం చేయించి మురుగునీరుపారుదల సక్రమంగా అయ్యేలాగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియపరచి న్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శివప్రసాద్ ప్రసాద్‌తో ఆస్పత్రి సమస్యలు, అభివద్ధి విషయంపై చర్చించారు. ఆసుపత్రి అభివద్ధికి కోసం కషి చేయనున్నట్లు కార్పొరేటర్ బి సత్యబాబు తెలిపారు.





మొక్కలు నాటిన కలెక్టర్

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి సంరక్షించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతినెల మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలసి నగరంలోని డి ఎం హెచ్ ఓ కార్యాలయం వద్ద గల కలెక్టరేట్ పెట్రోల్ బంక్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణంలో సమతుల్యత జరగాలంటే పచ్చదనం పెంపుదల చేయాలని ఇందుకోసం ప్రతి ఒక్కరు వారి ఇంటి ఆవరణలో కనీసం ఒక మొక్క నాటి సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ చంద్రశేఖర రావు, మచిలీపట్నం ఆర్డిఓ కే స్వాతి, కలక్టరేట్ ఏవో ఆంజనేయ ప్రసాద్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్య కళాశాలలో స్వచ్ఛాంధ్ర

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : ప్రతి మూడో శనివారం పరిసరాలను పరిశుభ్రత పాటిస్తూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాల మేరకు పింగళి వెంకయ్య వైద్య కళాశాలలో శనివారం ఉదయం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని వైద్య కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఆశాలత నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణంలో మొక్కలు నాటారు. పచ్చదనం పరిశుభ్రత పాటిస్తూ మొక్కలను పెంచుతూ పర్యావరణం ఆహ్లాదకరంగా ఉండాలన్నారు. జీవకోటి మనుగడకు పర్యావరణం కీలకమని అన్నారు. వైద్య విద్యార్థులతో కలిసి మొక్కల నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ ఆస్పటల్ డిప్యూటీ సూపర్డెంట్ శ్రీనివాస్, ఆర్ఎంఓ నిరంజన్ , యోగా గురువు ఇందిరా వైద్య కళాశాల విద్యార్థి విద్యార్థులు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. కొల్లి రాజేష్ ఆర్థిక సహకారం నిర్వహించిన ఈ శిబిరంలో 12 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. 8 మందికి ఆపరేషన్ అవసరమని వైద్యులు నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ, పెరుమాళ్ళు, లయన్ సభ్యులు వల్లభనేని వెంకట సుబ్బారావు, విజయ్, గాంధీ ప్రసాద్, శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

గవర్నర్ పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష


మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి - ఉయ్యూరు : ఈ నెల 25న రాష్ట్ర గవర్నర్ కృష్ణా జిల్లా పర్యటనకు అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం ఉయ్యూరులోని విశ్వశాంతి విద్యాసంస్థలో కష్ణా విశ్వవిద్యాలయానికి రాష్ట్ర గవర్నర్ రాక సందర్భంగా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ రాంజీ తో కలసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25న మధ్యాహ్నం 3 గంటలకు కృష్ణా విశ్వవిద్యాలయంలో జరగనున్న స్నాతకోత్సవాలకు కులపతి, రాష్ట్ర గవర్నర్ గౌరవ ఎస్ అబ్దుల్ నజీర్ విచ్చేయనున్నారన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలన్నారు. గవర్నర్, మంత్రి విజయవాడ నుండి కృష్ణా విశ్వవిద్యాలయం వరకు ప్రయాణించే మార్గంలో రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. విశ్వవిద్యాలయం పరిసరాలు చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రముఖులు ప్రయాణించే మార్గంలో ఒకసారి పరిశీలించి రహదారిపై గుంతలు పూడ్చి ఎత్తుపల్లాలు లేకుండా సరిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఉష, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, జిల్లా అగ్నిమాపక అధికారి ఏసురత్నం, మచిలీపట్నం ఆర్డిఓ కే స్వాతి, డిపిఓ జే అరుణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కేసరపల్లి నివేశనా స్థలాలకు రోడ్డు నిర్మాణం



ప్రజాశక్తి - గన్నవరం : మండలంలోనే అత్యధిక మంది పేదలకు నివేశన స్థలాలు కేటాయించిన కేసరపల్లి లేఅవుట్ కు మార్గం సుగమమైంది. ఏలూరు కాలువ గట్టుపై ఇరిగేషన్ శాఖకు చెందిన స్థలంలో గన్నవరం- కంకిపాడు ఆర్అండ్ రోడ్డు నుంచి లేఅవుట్ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఎంజీ ఎన్ఆర్ఆజీఎస్ నిధులు రూ.2 కోట్లతో సుమారు 1,280 మీటర్ల పొడవున పంచాయతీరాజ్ శాఖ పర్యవేక్షణలో రోడ్డు నిర్మాణం జరుగుతోంది. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ఇక్కడ లేఆవుట్లో సుమారు 3,450 మంది పేదలకు నివేశన స్థలాలు కేటాయిం చారు. అప్పట్లో కేసరపల్లి శివారు అప్పారావుపేట మీదుగా లేఅవుట్లోకి వెళ్లేలా ఏలూరు కాలువపై వంతెన నిర్మాణానికి సన్నహాలు జరిగాయి. అనంతరం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా ఏలూరు కాలువ గట్టుపై సుమారు ఏడు మీటర్ల వెడల్పున రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. ఏలూరు కాలువకు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేయకుండా నిర్మిస్తున్న రోడ్డు పటిష్టతపై సందేహాలు వ్యక్తమవుతున్నా సుమారు 20 అడుగుల ఎత్తులో కొత్తగా నిర్మిస్తున్న రోడ్డుకు ఇరువైపులా రైయిలింగ్ ఏర్పాటు చేయకపోతే ప్రమాదాలు జరగొచ్చన్నారు. నీటి ఉరవడికి కోతకు గురికా కుండా ప్రస్తుత గట్టును రెండు అడుగుల మేర ఎత్తు పెంచినట్లుగా చెబుతున్నారు. భారీ వాహనాలు రాకపోకలు సాగించకుండా రోడ్డు ప్రారంభంలో గడ్డర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ట్రాక్టర్లు, లైట్ మోటర్ వాహనాలను మాత్రమే అనుమతించనున్నట్లు పేర్కొన్నారు. బడ్జెట్ ఆధారంగా రోడ్డుపై కనీసం ఏలూరు కాలువ వైపునైనా రైయిలింగ్ నిర్మాణం చేసేందుకు పరిశీలన చేస్తు న్నామని పీఆర్ ఏఈ దాసు తెలిపారు.

పని గంటల పెంపుపై నిరసన



ఆందోళన చేస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : ఉద్యోగ కార్మిక వర్గాలకు రోజుకి 12 గంటలు పని విధానం అమలు చేయాలని క్యాబినెట్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ శనివారం మచిలీపట్నం రేవతి సెంటర్లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి సి హెచ్.జయరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను మారుస్తూ నాలుగు లేబర్ కోడ్లగా మార్చి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి పేరుతో రుద్దుతుంటే తాము సిద్ధంగా ఉన్నామని కూటమి ప్రభుత్వం ఈనెల 4న రాష్ట్ర క్యాబినెట్లో ఆమోదించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కావాలంటే యాజమాన్యం ఇంకా పని గంటలు పెంచుకోవచ్చు అని చెప్పటం ప్రభుత్వం దివాళా కోరుతనాన్ని సూచిస్తుందన్నారు. ఒకపక్క కార్మిక వర్గం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాలలో సరైన వేతనం పెంపుదల లేక చాలీచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని ప్రభుత్వం పని గంటలు ఎలా పెంచుతుందని, కార్మికులకు పని భారం పెంచే విధానాన్ని అమలు చేస్తుందని ఆయన అన్నారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం.పోలినాయుడు, మండల అధ్యక్షులు బూర సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలు మార్చుకోకపోతే కార్మిక వర్గం తిరుగుబాటుకు ఎదుర్కోవాల్సి వస్తుందని జులై తొమ్మిదో తారీఖున కేంద్ర ట్రేడ్ యూనియన్లు పిలుపుమేరకు దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం సత్తా చూపిస్తుందని ప్రభుత్వ నిర్ణయాలను తిప్పికొట్టేందుకు కార్మిక వర్గాన్ని సమాయత్తం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో టి చంద్రపాల్, ఈడె రామారావు, యూనస్, డి సత్యనారాయణ, ఎఐటియూసి నాయకులు లింగం ఫిలిప్, మోదుమూడి రామారావు, ఎర్రం శెట్టి ఈశ్వరరావు, ఏఐటియుఎఫ్ న్యూ నాయకులు వెంకటరామయ్య బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు 'లెజెండ్స్ సోషల్ సర్వీసెస్' అండ



ప్రజాశక్తి - కోడూరు : లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ సంస్థను స్థాపించిన నాటి నుంచి నేటి వరకు (గడచిన 23 సంవత్సరాలలో) లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ టీమ్ ఎప్పుడు వారి సేవలను అందిస్తూనే ఉంటుందని వ్యవస్థాపకులు పూతబోయిన అయ్యప్పస్వామి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిరంతరం సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తున్న తమ టీమ్కు సహాయ సహకారాలు అందిస్తున్న అవనిగడ్డ నియోజకవర్గం ప్రజాప్రతినిధులకు అధికారులకు, ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. దివిసీమలోని విద్యార్థులు ఆర్థిక స్థోమత లేక విద్య మధ్యలో ఆగిపోకూడదనే బీటెక్, ఎమ్టెక్, ఎంబీఏ, పాలిటెక్నిక్ వంటి ఉన్నత విద్యలను అభ్యసించలేకపోతున్న విద్యార్థినీ, విద్యార్థులకు వారి చదువులు పూర్తయ్యే వరకు తమ సంస్థ అన్ని విధాలా సహాయ సహకారాలు అందించి తోడ్పాటునిస్తుందన్నారు. విద్యార్థులకు సరి అయిన కెరీర్ గైడెన్స్ ఇచ్చి వారు ఉద్యోగాలలో స్థిరపడటానికి లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ తన వంతు ప్రయత్నం చేస్తుందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో చేరదలచిన వారు తమ లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ టీమ్ని సంప్రదించాలని విద్యార్థుల ఆర్థిక పరిస్థితిని వాకబు చేసి, అవసరం ఉన్న వారికి సహకారం అందిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు తమ టీమ్ సభ్యులు బడే నాని, బండే కిషోర్ను సంప్రదించాలన్నారు.



ప్రమాదకరంగా కల్వర్టు

ప్రజాశక్తి - గన్నవరం: స్థానిక శ్రీనగర్ కాలనీలోని ప్రధాన రహదారిపై మూడు రోడ్ల కూడలిలో ఉన్న కల్వర్టు ప్రమాదకరంగా మారింది. భారీ వాహనాల దాటికి డ్రెయినేజీ కల్వర్ట్ పై వేసిన సిమెంట్ దిమ్మలు పూర్తిగా దెబ్బతిన్నాయి. దీంతో రహదారి మధ్యలో భారీగా గుంత పడడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ముఖ్యంగా రాత్రి వేళలో ఆ గుంతలో పడి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. కల్వర్టు దెబ్బతిని నెలలు గడుస్తున్నప్పటికీ గ్రామ పంచాయతీ అధి కారులు కనీస మరమ్మతులు చేపట్టలేదు. దీంతో ప్రమాదాలను నివారించేందుకు స్థానికులే ముం దుకువచ్చారు. కల్వర్టుపై ఉన్న గుంతను వాహన దారులు ముందుగానే గుర్తించే విధంగా చెట్ల కొమ్మలను అక్కడ ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి దెబ్బతిన్న కల్వర్టుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

30 వరకు విద్యాజాగృతి ఉద్యమం

ప్రజాశక్తి - కంకిపాడు : జమాఅతె ఇస్లామీ హింద్ – విజయవాడ కానూరు ఆధ్వర్యంలో, సమాజంలో విద్య పట్ల అవగాహన కల్పించేందుకు, చదువుతోనే సమాజాభివృద్ధి సాధ్యమనే గొప్ప సందేశాన్ని ప్రజలకు చేరువ చేయడం కోసం ఈ ఉద్యమం చేపట్టినట్లు స్థానిక అధ్యక్షులు జనాబ్ జహీర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా నేడు ఉన్నత విద్య సామాన్య ప్రజలకు ఎంత భారమైందో వివరిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదానం కన్నా నేడు విద్యాదానం మిన్న అని హితవు పలికారు. ప్రముఖ రచయిత్రి షరీఫా మాట్లాడుతూ ఖుర్ ఆన్ లో ఇఖ్రా ఎడ్యుకేషన్ అనగా పఠించమనే తొలి ఆదేశమే ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ముజాహిదీ హబీబ్ ఖాన్ ఎమ్డి ఇర్ఫాన్, ఎమ్డి ఖలీద్, ఎమ్డి ఉమర్, ఎమ్డి ఇలియాస్ హబీబ్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.


మంటలు ఆర్పుతున్న దృశ్యం

వరిగడ్డి వాములు దగ్ధం

ప్రజాశక్తి - మొవ్వ : మొవ్వ మండలంలోని మొవ్వపాలెం గ్రామంలో శనివారం మధ్యాహ్నం రెండు వరిగడ్డివాములు దగ్ధమయ్యాయి. గ్రామంలోని తూమేటి రంగబాబు, మద్దాల మురళీకృష్ణ అనే రైతులకు చెందిన వరి గడ్డివాములు అగ్ని ప్రమాదానికి లోనవుగా మొవ్వ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కొణతం వెంకటేశ్వరరావు సిబ్బంది సహకారంతో మంటలను అదుపు చేశారు.

గుడివాడ ఎన్నికల సమన్వయకర్తగా చింతపల్లి

ప్రజాశక్తి - తోట్లవల్లూరు : టిడిపి సంస్థాగత కమిటీల నియామకాల్లో భాగంగా గుడివాడ నియోజకవర్గం, గుడివాడ రూరల్ మండల ఎన్నికల పరిశీలకులుగా వల్లూరుపాలెం గ్రామ టిడిపి సీనియర్ నాయకులు, రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు, మాజీ తోట్లవల్లూరు మండలం టిడిపి అధ్యక్షులు చింతపల్లి వెంకటేశ్వరరావును నియమించినట్లు పత్రికా సమావేశంలో ఆయన తెలిపారు. టిడిపి కేంద్ర కార్యాలయం నుండి నియామక ఉత్తర్వులు వచ్చాయని తెలిపారు.

పలుచోట్ల స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్

విజయవాడ : పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశాలిచ్చారు. ఈ మేరకు శనివారం అన్ని పోలీస్ స్టేషన్లోను, ఏ.సి.పి. ఆఫీసుల్లోనూ, డి.సి.పి.ఆఫీసుల్లో, ఎస్.బి. సి.సి.ఆర్.బి. ఆఫీసుల్లోనూ, పనికిరాని సామాన్లను తీసివేసి శుభ్రపరిచారు. పోలీసు స్టేషన్ పరిసార ప్రాంతాలు శుభ్ర పరచడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటాయని ముఖ్య ఉద్దేశంతో అధికారులు మరియు సిబ్బంది వారి వారి పోలీస్ స్టేషన్లలో, కార్యాలయాల్లో పరిశుభ్రతను పాటించి శుభ్రపరిచారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ, వృత్తి పట్ల క్రమశిక్షణ కలిగి ఉండాలని ముఖ్య ఉద్దేశంతో అన్ని పోలీస్ స్టేషన్‌ల సిబ్బంది, అధికారులు సంబంధిత సబ్ డివిజన్లలో శనివారం ఉదయం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు.

ఎన్‌టిటిపిఎస్‌లో

ఇబ్రహీంపట్నం : డాక్టర్ నార్ల తాతారావు తాప విద్యుత్ కేంద్రంలో సి కాలనీ టెలిఫోన్ ఎక్స్ఛేంజిలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛదివస్ కార్యక్రమం చీఫ్ ఇంజినీర్ పి. శివ రామాంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజినీర్ పి. శివ రామాంజనేయులు మాట్లాడుతూ దేశంలోనే అత్యంత పరిశుభ్రత కలిగిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. పరిశుభ్రత ఉంటే అనారోగ్యం ఉండదని, జీవితంలో ప్రతి ముఖ్యమైన రోజు ఒక్క మొక్కను ప్రతి ఒక్కరూ నాటితే భూ ప్రపంచం మొత్తము ఒక సుందర వనం అవుతుందన్నారు. మనం స్వచ్ఛమైన గాలిని పీల్చాలన్న ఇతర వ్యాధుల బారిన పడకుండా ఉండాలి అన్న మొక్కలు పెంచే కార్యక్రమం మరింత ముందుకు తీసుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటాం పని అయిపోయింది అని కాకుండా వాటి సంరక్షణ చర్యలు కూడా చేపట్టాలి అన్నారు. ప్రస్తుతం శనివారం ఎ కాలనీ మరియు బి కాలనీ లో 100 మొక్కలను నాటినట్లు తెలిపారు. ఈ వారంలోపు 500 మొక్కలను నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీర్స్ డా.యన్.టి.టి.పి.యస్ కె.వి.నాగేశ్వరరావు రమణయ్య, తిరుమలప్రసాద్, అనురాధ, కృష్ణారావు, ఉమామహేశ్వరరావు, రమణమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంజనీకుమార్, వెల్ఫేర్ ఆఫీసర్ లీల మరియు అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు యూనియన్ మరియు అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రి పై

విజయవాడ సిటీ : ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల సన్నిధిలో శనివారం ఉదయం స్వచ్ఛ భారత్‌లో భాగంగా దేవస్థాన ఈవోతో సహా సిబ్బంది ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. శనివారం ప్రధాన రాజగోపుర ప్రాంగణంలో స్వచ్ఛంద కార్యక్రమానికి అనుగుణంగా, పరిసరాలు స్వచ్ఛంగా ఉంచేందుకు రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించారు. దేవస్థానంలోని పలు విభాగాల అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె.శీనానాయక్ ఆలయ సిబ్బందితో పరిసరాల శుభ్రత, ఆలయ స్వచ్ఛత గురించి అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆలయసేవలో భాగంగా ఇఒ స్వయంగా దేవస్థానంలోని కొబ్బరికాయలు కొట్టే ప్రదేశం నుండి శివాలయం వరకు శుభ్రం చేశారు.

50వ డివిజన్‌లో

పరిసరాల పరిశుభ్రతతో ప్రజా ఆరోగ్యం పెంపొందించవచ్చుని 50వ డివిజన్ కార్పొరేటర్ బోయ సత్యబాబు పేర్కొన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల సమీపంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడారు. వర్షాకాలపు సీజనల్ వ్యాధులు నివారణకు వియంసి సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా 50వ డివిజన్ ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని విజ్ఞప్తి చేశారు. డివిజన్లో డ్రైనేజీ వ్యవస్థను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మొక్కలు విరివిగా నాటి పర్యావరణ పరిరక్షణతో పాటు పచ్చదనం పెంపుకి డివిజన్లోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 50 వ డివిజన్ సిపిఎం నాయకులతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

చిత్తరంజన్ గ్రేడ్- 2 శాఖా గ్రంథాలయంలో

విజయవాడ : చిత్తరంజన్ గ్రేడ్- 2 శాఖా గ్రంథాలయం సత్యనారాయణపురంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ సంపన్న, ఆరోగ్యకరమైన, సంతోషకరమైన జీవితం కోసం స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. గ్రంథాలయం ర్యాక్స్ లలోని పుస్తకాలను దుమ్ము ధూళి, దులిపి పరిశుభ్రపరిచారు. గ్రంథాలయ ఆవరణలోని గార్డెన్, ఆవరణను పరిశుభ్ర పరిచారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్, సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** మండలంలోని గండ్రాయి మెయిన్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర, కార్యక్రమాన్ని నిర్వహించారు. నేటి కార్యక్రమంలో మొదట పిల్లలు, గ్రామస్తులు, సచివాలయ మరియు, వైద్య, పంచాయతీ రాజ్ ఉద్యోగులు ప్రతిజ్ఞ చేయటమైనది. నేటి కార్యక్రమంలో ముఖ్య ఉద్దేశ్యమైన "నీరు-మీరు "గురించి సచివాలయ శెక్రటరీ రమాదేవి వివరించారు. గ్రామ శెక్రటరీ సంధ్య మాట్లాడుతూ నీరు మనకు మరియు సమస్త జీవులకు ప్రాణాధారమణి నీటిని పొదుపు గా వాడాలని, నీరు మనకు కావలంటే వర్షాలు పడాలని, వర్షాలు పడాలంటే చెట్లునాటాలని. కావున మనందరం.ప్రతి సంవత్సరం కనీసం ఐదు చెట్లునాటాలని పిల్లలకు వివరించారు. తదనంతరం మానవహారం చేసి, స్లోగన్స్ ఇచ్చారు మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటి చైర్మన్ నరేష్, పాఠశాల ప్రదానోపాద్యాయులు రమేష్ బాబు, ఉపాధ్యాయులు సుబ్బారావు, దేవదానం, ముక్తేశ్వరావు, సి.ఆర్.పి.రామ్ ప్రసాద్ సచివాలయ ఉద్యోగులు అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ ఉద్యోగులు, వైద్య శాఖ ఉద్యోగులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ మరియు పరిసర ప్రాంతాలను శుభ్రపరిచిన ఎన్టీఆర్ జిల్లా పోలీసులు



50వ డివిజన్‌లో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ సత్యబాబు



విజయవాడ కనక దుర్గగుడిలో స్వచ్ఛదివస్ కార్యక్రమంలో భాగంగా గుడి ఆవరణలో శుభ్ర పరుస్తున్న ఇఒ వికె.శీనానాయక్



ఇబ్రహీంపట్నం, డాక్టర్ నార్ల తాతారావు తాప విద్యుత్ కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛదివస్ కార్యక్రమం చీఫ్ ఇంజినీర్ పి. శివ రామాంజనేయులు, తదితరులు

పలుచోట్ల యోగా దినోత్సవం

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అన్ని మండలాల్లోనూ ఉద్యోగులు, విద్యార్థులు అధికారులు యోగా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల కేంద్రములో జెడ్పీ హైస్కూల్లో యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించడమైనది. రెడ్డిగూడెం మండల స్పెషల్ ఆఫీసర్ బాలాజీ కుమార్ పాల్గొని ప్రతిరోజు మన దినచర్యలో యోగా చేయడం వలన కలిగే ఉపయోగాలు గురించి అందరికీ వివరించారు. **విజయవాడ సిటీ :** షేక్ రాజా సాహెబ్ మినీ జనరల్ హాస్పిటలో అంతర్జాతీయ యోగ దినోత్సవం, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం ఘనంగా జరిగింది. కెబిఎన్ కళాశాల ఎన్.ఎస్.ఎస్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం సంయుక్తంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించాయి. యోగ శిక్షకులు డి.హేమచంద్రరావు విద్యార్థుల చేత యోగాసనాలు, సూర్యనమస్కారాలు చేయించారు. యోగ సాధన ద్వారా మానసిక చైతన్యం ఉత్తేజితం అయ్యే విధానాన్ని వివరించారు. శ్రీ వెంకటేశ్వర యోగ సేవా కేంద్రం ఆధ్వర్యంలో భవానిపురం వన్ శాఖ సమక్షంలో వైభవంగా యోగా ప్రదర్శన జరిగింది. అన్నా క్యాంటీన్ ఎదుట రహదారిపై , ఐకానిక్ గాంధీ హిల్స్‌లో యోగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని 4(ఎ) గర్ల్స్ బెటాలియన్ ఎన్‌సిసి-విజయవాడ, గాంధీ హిల్ ఫౌండేషన్‌తో కలిసి నిర్వహించారు. **వత్సవాయి :** పెనుగంచిప్రోలు గ్రామంలోని ఎస్ ఎస్ పిఎం జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హెచ్ఎం బాబురావు ఆధ్వర్యంలో యోగా నిర్వహించారు. **ఇబ్రహీంపట్నం :** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్లస్ లో ఇంటర్నేషనల్ యోగ డే వేడుకలు యోగాంధ్ర నిర్వహించారు. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో బాలికలు 600 మంది విద్యార్థులు టీచర్స్‌తో కలిసి పాల్గొన్నారు. యోగా కాంపిటీషన్స్ డ్రాయింగ్‌లో (యోగా వ్యాయామ చిత్ర లేఖనంలో) పాల్గొన్న వారికి పార్టిసిపేట్ సర్టిఫికెట్‌లు, ప్రథమ ద్వితీయ, తృతీయ స్థానంలో చిత్ర లేఖనం వేసిన వాళ్ళకి మెమెంటో బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.హేమలత, ఎస్ఎమ్‌సి చైర్పర్సన్ ఎస్ కె బాజ్‌బీ అందజేశారు. నూతన డ్రాయింగ్ ఉపాధ్యాయురాలు లక్ష్మణ్ బాబు తో పాటు యోగా వ్యాయామ నిపుణురాలు ఎ.స్ కె రిజ్వానా యోగాసనాలు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు అపూర్వమైన యోగా భంగిమలు ప్రదర్శించారు. ఇబ్రహీంపట్నంలోని అన్ని గ్రామాలలో మరియు సచివాలయాల్లోనూ ప్రపంచ యోగేంద్ర కార్యక్రమం నిర్వహించారు. ఎన్‌టిటిపిఎస్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భముగా డాక్టర్ నార్లతాతారావ్ తాప విద్యుత్ కేంద్రము ఎ - కాలనీలోని యస్.వి.సి.టి కల్యాణ మండపంలో సామూహిక యోగా కార్యక్రమాన్ని పర్యవేక్షక ఇంజినీర్ పరిపాలనా విభాగము కె.వి. నాగేశ్వరరావు ప్రారంభించారు. **ఇబ్రహీంపట్నం :** కొండపల్లి లోని రవీంద్ర భారతి స్కూల్ లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో యోగా సాధన చేశారు. ఇబ్రహీంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బాల బాలికలు యోగాలో పాల్గొన్నారు. **ఎడ్యుకేషన్ :** సింగ్ నగర్ లోని శ్రీరామ్ పాఠశాల ఆధ్వర్యంలో షాది ఖానా గ్రౌండ్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. సుమారు వెయ్యిమంది విద్యార్థులకు యోగాసనాలు నేర్పించారు. పాఠశాల డైరెక్టర్ బోనీ మాధురి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.విజయవాడలోని గురునానక్ నగర్ డాన్ బాస్కో స్కూల్‌లో శనివారం యోగా వేడుకలు జరిగాయి. **తిరువూరు :** తిరువూరు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల మైదానంలో ఘనంగా జరి గింది. **విజయవాడ అర్బన్ :** కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విజయవాడ చాప్టర్ ఆధ్వర్యంలో నగరంలోని ఎస్. ఏ. సి. కళ్యాణ మండపంలో యోగా నిర్వహించారు. **విజయవాడ :** విజయవాడ పి.బి. సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్స్‌లో 400 మందికి పైగా సిద్ధార్థ జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. చిత్తరంజన్ గ్రేడ్- 2 సత్యనారాయణపురంలో నిర్వహించారు. ఠాగూర్ గ్రంథాలయంలో యోగా ఏర్పాటు చేశారు. **నందిగామ :** నందిగామ జిల్లా పరిషత్ హై స్కూల్ వేదికగా ఆర్డీఓ బాలకృష్ణ మున్సిపల్ కమిషనర్ లోవరాజ్, నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కష్ణకుమారి , ఎమ్మార్వో సురేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు యోగాలో పాల్గొన్నారు. **విజయవాడ :** ఏపిఐఐసీ కాలనీలోని మున్సిపల్ పార్క్ లో ఆయన మెంబర్ సెక్రటరీ శ్రీ శరవణ్, సిబ్బందితో కలిసి యోగా సాధన చే శారు. విజయవాడకు చెందిన ప్రకతి వైద్యులు డా. మంతెన సత్యనారాయణ రాజు గారి సిబ్బంది పర్యవేక్షణలో నిర్వహించారు **గుడివాడ :** గుడివాడ రూరల్ మండలంలోని అన్ని గ్రామాలలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడివాడ రూరల్ మండలంలోని బొమ్ములూరు, బిళ్ళపాడు గ్రామ సచివాలయాల్లో మండల పరిషత్ అధికారులు పాల్గొని ఏరియాలో మొక్కలు నాటారు. **జగ్గయ్యపేట :** పట్టణంలో మార్కెట్ యార్డులో జగ్గయ్యపేట పురపాలక సంఘం వారు ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలో ముఖ్య అతిథులుగా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం శ్రీ రఘురామ్, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మరియు కౌన్సిలర్లు, విద్యార్థిని, విద్యార్థులు పోలీస్, రెవిన్యూ, తదితర డిపార్ట్మెంట్ వారు, యోగ గురువులు పాల్గొని యోగాసనాలు వేశారు. ఏకత్వా పాఠశాలలో నిర్వహించారు. **వీరులపాడు :** యోగా అనేది శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శ్రేయస్సును పెంపొందించే ఒక ప్రాచీన అభ్యాసం. యోగా చేయడం వల్ల శారీరక దఢత్వం, వశ్యత, బలం పెరుగుతాయి, అలాగే ఒత్తిడి తగ్గుతుంది, మానసిక స్పష్టత మెరుగుపడి నిద్ర నాణ్యత మెరుగుపడుతుందని ఏకత్వా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ అమరనేని మనోజ్ అన్నారు. వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలోని ఏకత్వా పాఠశాలలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.



మొక్క నాటిన మేయర్ బెల్లం దుర్గ

రామలింగేశ్వర నగర్‌లో స్వచ్ఛాంధ్ర

ప్రజాశక్తి - విజయవాడ

స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర ప్రోగ్రామ్ లో బీట్ ది హీట్ అనే నినాదంతో విజయవాడ తూర్పు నియోజకవర్గ 15 డివిజన్ రామలింగేశ్వర నగర్ 72వ సచివాలయం పరిధిలో సాయిరాం కట్ పీసెస్ రోడ్డులో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయవాడ నగర డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ పాల్గొని ర్యాలీగా బయలుదేరి ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రకతి వైపరీత్యాలు కలిగినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, మొక్కల ఆవశ్యకత గురించి, యోగా ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సోమరాజు , శానిటరీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది, ఆర్పీ, పారిశుభ కార్మికులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు

ప్రజాశక్తి - మోపిదేవి :

గ్రామీణ ప్రాంతాల రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. మోపిదేవి మండలంలో అభివృద్ధికి నోచుకోక ఎంతోకాలంగా ప్రజలు ఇబ్బంది పడుతున్న మూడు రహదారులకు నిధులు మంజూరయ్యాయి. నాగాయతిప్ప – పొచుగానిలంక రోడ్డు కొరకు 1 కోటి 17 లక్షలు పెదకళ్ళేపల్లి – మేళ్ళమర్రు రోడ్డు కొరకు 2 కోట్ల 66 లక్షలు.అయోధ్య – అర్జావారి పాలెం – కూరేటివారి పాలెం – అడపావారి పాలెం రోడ్డు కొరకు 1 కోటి 60 లక్షలు చొప్పున నిధులు మంజూరు చేసిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, అవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌కి, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరికి మోపిదేవి మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - కలక్టరేట్ (కృష్ణా) :

ఉమ్మడి కృష్ణా జిల్లాలో డియస్.సి.2008, డియస్.సి.1998 మినిమం టైంస్కేల్ ఉపాధ్యాయులకు ఈ నెల 22న బదిలీల కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి పి.వి.జె.రామరావు తెలిపారు. జిల్లా విద్యాశాఖదికారి వారి కార్యాలయము లో ఉదయం 10.30 కి ప్రారంభం అవుతుందన్నారు. తొలుత 2008 తరువాత 1998 వారికీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల జాబితా deoksn.weebly.com వెబ్ సైట్‌లో పొందు పరిచినట్లు తెలిపారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఉపాధ్యాయులు బదిలీల కౌన్సిలింగ్‌కు తప్పని సరిగా హాజరు కావాల్సిందిగా కోరారు. ఉపాధ్యాయులు ఎవరైనా ఈ బదిలీల కౌన్సిలింగ్‌కు హాజరు కాని యెడల మిగులు ఖాళీలు కేటాయిస్తున్నట్లు తెలిపారు.

కేన్సర్ స్క్రీనింగ్ మొబైల్ వాహనం ప్రారంభం

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ప్రజలందరికీ నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి అన్నారు. శనివారం భారత్ ఎలక్ట్రానిక్స్ సంస్థ రూ.3.50కోట్ల సిఎస్ఆర్ నిధులతో గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ మొబైల్ కేన్సర్ స్క్రీనింగ్ అండ్ డయాగ్నొస్టిక్ యూనిట్ జీవన్ రథ్ బస్సును ఎంపి వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే వెనిగండ్ల రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ కేన్సర్ మహమ్మారితో పార్లమెంట్ పరిధిలో వందలాది మంది చనిపోతున్నట్లు నివేదికల ద్వారా గుర్తించి మూడున్నర కోట్ల నిధులతో ఆల్ట్రాసౌండ్, బ్లెడ్‌టెస్ట్ అత్యాధునిక వసతులతో జీవన్ రథ్ బస్సులను ప్రజలకు అందుబాటులో తెచ్చామన్నారు. ఇప్పటికే మచిలీపట్నం, పెడన నియోజకవర్గాల్లో అందుబాటులోకి వచ్చిన ఈ బస్సు ద్వారా పదుల సంఖ్యలో కేన్సర్ బారిన పడిన వారిని ముందస్తుగా గుర్తించి చికిత్స అందిస్తున్నామన్నారు. గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి కోటి 85 లక్షలతో సిటీస్కాన్ మంజూరయిందని, హాస్పటల్ భవనాల పైన రూ.76 లక్షలతో అత్యాధునిక సోలార్ ప్లాంట్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ గ్రామాల్లోకి వచ్చే జీవన్ రథ్ బస్సులోని అడ్వాన్స్‌డ్ వైద్య సేవలను ప్రజలందరూ సమయాన్ని కేటాయించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంతో ప్రతిభ, సమర్థత, పరిజ్ఞానం కలిగిన ఎంపీ బాలశౌరి సహచర్యంలో తాను అనేక విషయాలను నేర్చుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కష్ణాజిల్లా మార్క్ ఫైడ్ చైర్మన్ బండి రామకృష్ణ, డిసిహెచ్ఎస్ శేషుకుమార్, ఆర్డిఓ జి.బాలసుబ్రమణ్యం, హాస్పటల్ సూపరింటెండెంట్ ఇందిరాదేవి, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, అభివృద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ జోన్స్ దయానంద్, సభ్యులు మరిదు కరుణ, దేవేంద్రుడు, ప్రోగ్రాం ఆఫీసర్ బిందు, పీపీ యూనిట్ వైద్యులు శ్వేత, నాయకులు పిన్నమనేని బాబ్జి, చేకూరి జగన్మోహన్రావు, టిడిపి పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, బిజెపి అధ్యక్షుడు ఆర్కే, వైద్య అధికారులు, హాస్పిటల్ వైద్యులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అడ్వాన్స్‌డ్ మొబైల్ బస్సును ప్రారంభిస్తున్న ఎంపి, ఎమ్మెల్యేలు

రికార్డుల కోసం గిరిజన విద్యార్థులతో ప్రభుత్వం చెలగాటం : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : యోగాంధ్ర పేరుతో గిరిజన ప్రాంతాల నుండి 25 వేల మంది విద్యార్థులను కనీస సౌకర్యాలు అందించకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసిన ప్రభుత్వ తీరును భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కృష్ణ జిల్లా కమిటీ జిల్లా కార్యదర్శి ఎస్.సమరం శనివారం ఒక ప్రకటన ద్వారా తీవ్రంగా ఖండించారు. గిన్నిస్ రికార్డు కోసం విశఖపట్నం వేదికగా యోగాంధ్ర కార్యక్రమం చేపట్టి విద్యార్థులకు మౌళిక సదుపాయాలు అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. విద్యార్థులను జూన్ 20న తెల్లవారుజామున ప్రత్యేక బస్సుల్లో ఏయూ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్‌కు తరలించారని, వచ్చిన వారికి సరైన ఆహారం, తాగునీరు, మరుగుదొడ్లు, వసతి సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చిన వారిలో ఎక్కువ మంది చిన్నారులే కావడంతో వసతి ఏర్పాట్లు లేక వందల మంది విద్యార్థులు మైదానాల్లో, బస్సుల్లో నిద్రించాల్సిన దుస్థితి ప్రభుత్వం సృష్టించిందని అన్నారు. ఈ సంఘటన ప్రభుత్వం యొక్క బాధ్యతారాహిత్యం స్పష్టం చేస్తుందన్నారు. ఉత్తరాంధ్ర, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల పరిధిలో ముందస్తుగానే కళాశాల బస్సులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంతో ఎక్కువ విద్యాసంస్థలు మూడు రోజులపాటు సెలవులు ఇవ్వాల్సి వచ్చిందన్నారు. నన్నయ యూనివర్శిటీ పరిధిలో లా పరీక్షలు జరుగుతున్నా నేపథ్యంలో దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు రవాణా అంతరాయం ఏర్పడి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారన్నారు. గిన్నిస్ రికార్డుల కోసం విద్యార్థలను ఉపయోగించడం సరికాదని ప్రభుత్వానికి హెచ్చరించారు.

విద్యావికాస్ వ్యవస్థాపక డైరెక్టర్ సుబ్బారావు విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - గుడివాడ : విద్యావికాస్ వ్యవస్థాపకులు ఎందరో సామాన్య విద్యార్థులను అసామాన్యులుగా అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్ది ఎందరో మన్ననలు అందుకున్న మహా గొప్పవ్యక్తి ముప్పాళ్ళ సుబ్బారావు అని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. శనివారం విద్యావికాస్ ఫౌండర్ డైరెక్టర్ ముప్పాళ్ళ సుబ్బారావు 72వ జయంతిని పురస్కరించుకుని స్థానిక రాజేంద్రనగర్‌లోని విద్యావికాస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సిలికాన్ విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన సహచరులు గుడ్లవల్లేరు కళాశాల రిటైర్డ్ అధ్యాపకులు యలమంచిలి పూర్ణ చంద్ర ప్రసాద్, నిమ్మగడ్డ కృష్ణారావు మాట్లాడుతూ ఆయన ఔన్నత్యాన్ని గురించి గొప్పగా అభివర్ణించారు. నిత్య బోధనా ప్రియులు, మహెూన్నత మానవతా మూర్తి ఎందరో జీవితాలకు వెలుగుబాట చూపిన సన్మార్గదర్శి విద్యావికాస్ చిన్నారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది శ్రేయస్సుకై నిరంతరం తపించిన ఆశయమూర్తి ముప్పాళ్ళ సుబ్బారావు ఆకాంక్షల మేరకు ఈ విద్యావికాస్ విద్యావ్యవస్థను మరింత పట్టుదలతో ముందుకు తీసుకెళతామని ఆయన సోదరుడు విద్యావికాస్ డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు, విద్యావికాస్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ కొమ్మినేని నిష్ణాత్, విద్యావికాస్ అకడమిక్ డైరెక్టర్ వెల్లంకి రేష్మా చౌదరిలు ఈ సందర్భంగా ప్రతినబూనారు. ఈకార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు, పుర ప్రజలు, విద్యావికాస్ శ్రేయోభిలాషులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

మోపిదేవిలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర

ప్రజాశక్తి - మోపిదేవి : మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం ఉద్యోగులు తాత్కాలిక సిబ్బంది స్వచ్ఛ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దేవస్థానం కోనేరు పరిసరాలు ఆలయ ప్రాంగణంలో సిబ్బంది పరిసరాలను పరిశుభ్రం చేయడం మొక్కలు నాటడం తదితర కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని డిప్యూటీ కమిషనర్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆలయ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.





పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైసిపి నేతలు

యువతను మోసగించిన కూటమి

ప్రజాశక్తి - గుడివాడ : కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో నష్టపోయిన యువతరానికి మద్దతుగా మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 23న జరగనున్న యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కృష్ణాజిల్లా వైసిపి యువజన విభాగ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక రాజేంద్రనగర్‌లోని నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువత పోరు పోస్టర్‌ను పార్టీ నాయకులు మండలి హనుమంతరావు, పాలేటి చంటి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, నందివాడ మండల అధ్యక్షుడు పెయ్యల ఆదాం తదితర నాయకులతో కలిసి మెరుగు మాల కాళీ ఉదయం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ నియోజకవర్గం వైసీపీ యూత్ అధ్యక్షుడు గంటా సురేష్, పట్టణ అధ్యక్షుడు అడపా హర్ష, నాయకులు అద్దేపల్లి పురుషోత్తం, లోయ రాజేష్, సింహాద్రి రాంబాబు, రమణకుమార్, జ్యోతుల మణికంత, చుండూరు శేఖర్, తాళ్లూరి ప్రశాంత్, మూడేడ్ల ఉమా, గణేష్, పుల్లేటికుర్తి కృష్ణ, నీరుడు ప్రసాద్, హారిక, మద్దాల సురేఖ తదితరులు పాల్గొన్నారు.




పంచాయతీకి ఫ్రీజర్ బాక్స్‌లు అందజేత

ప్రజాశక్తి - గన్నవరం :

గన్నవరానికి చెందిన ప్రముఖులు తోటకూర అపరాయ వర్మ- శాంతాదేవి, నెక్కలపూడి సుబ్రహ్మణ్యం – కృష్ణకుమారి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు గన్నవరం పంచాయతీకి రెండు ఫ్రీజర్ బాక్స్ లను శనివారం అందజేశారు. పంచాయతీ పరిధిలోని ప్రజల సౌకర్యార్థం, సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా వీటిని బహూకరించినట్లు దాతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దాసరి వెంకట బాలవర్ధన్ రావు మాట్లాడుతూ.. పంచాయతీ అభివృద్ధికి ప్రభుత్వంతోపాటు దాతల సహకారం కూడా అవసరం అన్నారు. తల్లిదండ్రుల పేరుతో మంచి పనులు చేయడం ద్వారా వారి పేరు చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నిడమర్తి సౌజన్య, నాగేశ్వరరావు, ఆర్థిక విశ్లేషకులు గన్నె వెంకట్రావు, పెద్దలు టి ఎస్ ఆర్ కే ప్రసాద్, నెక్కలపూడి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మొవ్వ పిహెచ్‌సి డాక్టర్ బదిలీ

ప్రజాశక్తి - మొవ్వ : మొవ్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా కొనసాగుతున్న డాక్టర్ ఎం.వేద రాజ్ చిత్తూరు జిల్లా కుప్పం వైద్యశాలకు బదిలీ అయ్యారు. వైద్య శాఖలో ఇటీవల నిర్వహించిన సాధారణ బదిలీల్లో భాగంగా ఈయన బదిలీ అయ్యారని అధికారులు పేర్కొన్నారు. కాగా ఆ స్థానంలో ఇంకెవరిని నియమించలేదు.





డ్రైన్, రోడ్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి 22వ వార్డులో నూతన డ్రైన్, సిసి రోడ్‌లకు శనివారం శంకుస్థాపన చేశారు. రూ.8.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రైన్, రోడ్లకు ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ ఛైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ వల్లూరు జమాయి దేవ కుమారి, చనుమోలు నారాయణ పాల్గొన్నారు.



జెవివి గోడ పత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - తిరువూరు : విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణ, శాస్త్రీయ దక్పధం తదితర అంశాలపై జన విజ్ఞాన వేదిక ఎనలేని కషి చేస్తుందని, ప్రతి ఒక్కరూ జెవివి లోసభ్యులుగా చేరి సమాజాన్ని శాస్త్ర సాంకేతిక రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లేందుంకు ప్రయత్నం చేయాలని కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శరత్ బాబు కోరారు. శనివారం పాఠశాలలో జెవివి సభ్యత్వ నమోదు గోడ పత్రికను జెవివి నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జెవివి జిల్లా కార్యదర్శి ఎం. రాం ప్రదీప్, మండల ప్రధాన కార్యదర్శి ఎస్. రాం కుమార్, సమతా విభాగం కన్వీనర్ వి. తేజ స్విని, నాయకులు డి. నాగేంద్ర రావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

బజాజ్ 'మీ కోసం' బీమా

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థల్లో ఒకటైన బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఆంధ్రప్రదేశ్ నివాసుల నిర్దిష్ట ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి శ్రద్ధతో రూపొందించబడిన 'మీ కోసం' అనే ఒక సరికొత్త హెల్త్ ఇన్సూరెన్స్ ప్రోడక్ట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్టు బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ప్రతినిధి డాక్టర్ తపన్ సింఘేల్ తెలిపారు. 'మీ కోసం' అనేది కేవలం ఒక హెల్త్ ప్లాన్ మాత్రమే కాదని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ప్రత్యేక వైద్య అవసరాలను దష్టిలో ఉంచుకొని రూపొందించబడిన కవరేజ్‌తో నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను రాష్ట్ర ప్రజలకు అందుబాటులో తీసుకురావడానికి చూపే నిబద్ధత అన్నారు. ప్రాంతాల వారీగా ఆరోగ్య సంరక్షణ సవాళ్లు, ఖర్చులు మరియు అందుబాటులో ఉండే చికిత్స మారుతుంటాయి అని అర్థం చేసుకున్న బజాజ్ అలియంజ్, అందరికీ ఒకే రకమైన పరిష్కారం అందించడానికి బదులుగా వ్యక్తిగతీకరించిన కవరేజ్ అందించడానికి 'మీ కోసం' ను రూపొందించిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ఆసుపత్రి మౌలిక సదుపాయాలు మరియు ధరలను దష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో నివసించే ప్రజలు తమకు అవసరమైన రక్షణను పొందే విధంగా ఈ ప్లాన్ ప్రత్యేకంగా వారి కోసం రూపొందించబడిందని చెప్పారు. తక్కువ ధరలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా రూపొందించబడిన 'మీ కోసం' ఆంధ్ర ప్రదేశ్ ప్రజల కోసం ప్రత్యేకంగా కస్టమైజ్ చేయబడిన ప్రీమియంలతో విస్తతమైన కవరేజ్ అందిస్తుంది. పాలసీ వ్యక్తిగత మరియు ఫ్లోటర్ వేరియంట్లలో అందుబాటులో ఉందని, ఈ కారణంగా ఇది వ్యక్తులకు మరియు కుటుంబాలకు ఒక అనుకూలమైన పరిష్కారంగా నిలుస్తుందన్నారు. రూ.5 లక్షల నుండి రూ.20 లక్షల వరకు ఉండే ఫ్లెక్సిబుల్ ఇన్సూరెన్స్ మొత్తం ఎంపికలతో, యువ ప్రొఫెషనల్స్ నుండి వద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ వారి ప్రత్యేక హెల్త్‌కేర్ అవసరాలకు తగిన కవరేజ్ ఎంపికను 'మీ కోసం' అందిస్తుందని తెలిపారు.

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా నిరసన



వాంబేకాలనీలో...

ప్రజాశక్తి - విజయవాడ : విద్యుత్ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా విజయవాడ సింగ్ నగర్ 61వ డివిజన్ శాంతినగర్ మసీద్ ఏరియాలో శనివారం నిరసన తెలిపారు. సిహెచ్ అరుణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ నాయకులు కరోతి దుర్గారావు, చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ బాగున్న డిజిటల్ మీటర్లను తొలగించి ప్రజల కళ్లుగప్పి స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని విమర్శించారు. ముందు ప్రభుత్వ కార్యాలయాలకు, ఆ తదుపరి షాపులు, పరిశ్రమలు, సంస్థలకు బిగించారని, ఇప్పుడు నివాస గహాలకు పెడుతున్నారని అన్నారు. వినియోగదారుల ముందస్తు అనుమతి లేకుండా, మోసపూరిత మాటలతో, బెదిరింపులతో మీటర్లు బిగిస్తున్నారు. బలవంతంగా మీటర్లు బిగిస్తే ప్రజలతో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పి.సూరిబాబు, వి.మహేష్ ఎన్.అమ్మాజమ్మ విజయలక్ష్మి .చిట్టెమ్మ .కుమారి తదితరులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. అలాగే మధురానగర్ ఇందిరా కాలనీ వీధిలో మహిళలు నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణమూర్తి మాట్లాడుతూ ఏ ఇంటికి కరెంటు స్మార్ట్ మీటర్లు పెట్టడానికి వచ్చినా ఐక్యంగా ఎదుర్కోవాలన్నారు. ఎన్నికల్లో స్మార్ట్ మీటర్లు పెడితే పగులగొట్టాలని చెప్పిన మంత్రి లోకేష్.... ఇప్పుడు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం ప్రజలను మోసం చేయడమే అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు సిహెచ్ అన్నపూర్ణ. జి లక్ష్మి. కే లావణ్య, శ్రీదేవి, సుమతి, విబంగారమ్మ పాల్గొన్నారు.



మధురానగర్‌లో

గంపలగూడెం దళితవాడ పాఠశాల కొనసాగించాలని ఆందోళన

ప్రజాశక్తి - గంపలగూడెం: రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖలో రేష్నలైజేషన్ పేరుతో విద్యార్థులను ఇబ్బంది పెడుతోందని గంపలగూడెం తూర్పు దళితవాడకు చెందిన పెద్దలు, పిల్లల తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు. స్థానికంగా ఉన్న స్పెషల్ ఎలిమెంటరీ పాఠశాలలో ఐదవ తరగతి వరకు కొనసాగుతున్న విద్యార్థులలో నుండి 3, 4, 5 తరగతులకు చెందిన విద్యార్థినీ విద్యార్థులను తమ ప్రాంతానికి దూరంగా ఉన్న ఎస్సీ, బీసీ పాఠశాలకు తరలించడం సరికాదన్నారు. ఈ ప్రక్రియలో విద్యార్థులకు ప్రయాణ సమయంలో రక్షణ ఉండదన్నారు. ఎట్టి పరిస్థితుల్లో తమ పాఠశాలలో ఐదవ తరగతి వరకు తరగతులు నిర్వహించాల్సిందేనని పట్టుబట్టారు. శనివారం గంటపాటు తల్లిదండ్రులు, దళితవాడ పెద్దలు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కోట కోటేశ్వరరావు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు కొంగల మోజెస్, కోట వెంకట రామారావు, కాంతారావు,వేల్పుల రామారావు, తదితరులు పాల్గొన్నారు. ఈ విషయమై మండల విద్యాశాఖ అధికారి పివిడిఎల్ నరసింహారావును ఆరాతీయగా, ఇప్పటికే ఎస్సీ, బీసీ పాఠశాల సిబ్బంది భద్రత కల్పించి, విద్యార్థులను పాఠశాలకు, పాఠశాల నుండి ఇంటికి తరలిస్తున్నట్లు చెప్పారు. ఏది ఎలా ఉన్నా ప్రభుత్వ విధి విధానాలను మార్చే విధానం తమకు లేదని తెల్చి చెప్పారు.



'డ్రగ్స్‌కు శవయాత్ర'



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని మాదక ద్రవ్యాల వినియోగంపై వ్యతిరేక ప్రచారంలో భాగంగా 'డ్రగ్స్‌కి శవయాత్ర' నిర్వహించారు. నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మతో పడమట త్రివేణి కళాశాల నుండి పడమట ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులు మానవహారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎన్టీఆర్ జిల్లా ఈగల్ టీం సర్కిల్ ఇన్స్పెక్టర్ టి ధనుంజయ్ నాయుడు హాజరై మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజాన్ని కషిచెయ్యాలన్నారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. మాదక ద్రవ్యాలను సేవించి చెడు మార్గంలో పయనించడం వలన తమ భవిష్యత్తుకు, తమ కుటుంబాలకు, సభ్య సమాజానికి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. పూర్తి అవగాహనతో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగాన్ని నివారించవచ్చన్నారు. నవజీవన్ బాల భవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ తంబీ జోసెఫ్ మాట్లాడుతూ మత్తపదార్థాలు క్రమేపీ నియంత్రణ కోల్పోయి మత్తుకు బానిసలు అవుతారని అన్నారు. మత్తుపదార్థాల వలన ఆరోగ్యం క్షీణించడంతోపాటు సామాజికంగా, ఆర్థికంగా నష్టపోయి కుటుంబ సత్సంబంధాలను కోల్పోతామని తెలిపారు. నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ ఈ నెల 19 నుండి 26 వరకు విజయవాడ, పరిసర ప్రాంతాలలో 'డ్రగ్స్ కి శవయాత్ర' దిష్టిబొమ్మతో ర్యాలీ, మానవహారాలు నిర్వహించి ప్రతిజ్ఞ చేయిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో త్రివేణి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పుష్పలత, ఈగల్ సబ్ ఇన్స్పెక్టర్ యమ్.వీరంజనేయులు, పడమట పోలీసు ఆనంద్ కుమార్, నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్లు జ్యోతి చంద్రిక, నజ్మా, కె ప్రియాంక పాల్గొన్నారు



మైలవరంలో విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి : మైలవరం. : మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మైలవరం ఎక్సైజ్ సీఐ జే శ్రీనివాస్ అన్నారు. స్థానిక నారాయణ స్కూల్ లోని పదవ తరగతి విద్యార్థులకు శనివారం మాతకద్రవ్యాలు, నాటు సారాయి వల్ల కలిగే అనర్థాలను వివరించారు.

9న సమ్మెలో హాకర్లు పాల్గొనాలి

ప్రచారంలో సిఐటియు నేతల పిలుపు

ప్రజాశక్తి - విజయవాడ : చిరు వ్యాపారస్తులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వ బ్యాంకుల ద్వారా సబ్సిడీ లోన్ ఇవ్వాలని, వేధింపులు ఆపాలని జులై 9న జరిగే దేశ సార్వత్రిక సమ్మెలో హాకర్లందరూ పాల్గొవాలని సిఐటియు సెంట్రల్ సిటీ నగర అధ్యక్షులు కె.దుర్గారావు పిలుపునిచ్చారు. విజయవాడ బీసెంట్ రోడ్ సెంటర్లో జరిగిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నగరంలో చిరు వ్యాపారాల ద్వారా స్వయం ఉపాధి పొందుతున్న హకర్లు వేలాదిమంది రోడ్లపై జీవనోపాధి పొందుతున్నారన్నారు. వారిపై అధికారులు, పోలీసుల వేధింపులు పెరిగిపోయాయన్నారు. ట్రాఫిక్ పేరుతో అధికార పార్టీ నాయకులు తోపుడుబండ్లను బలవంతంగా తొలగిస్తున్నారని విమర్శించారు. ఈకార్యక్రమంలో సిఐటియు నగర్ నాయకులు వై.సుబ్బారావు. బి లక్ష్మణరావు. హాకర్స్ నగర అధ్యక్ష కార్యదర్శులు బి వెంకటేశ్వరావు, సిహెచ్ మురళి, నాయకులు ఎస్కే మస్తాన్, సూరమ్మ, గణేష్, పద్మ, రాము, పార్వతి పాల్గొన్నారు.

